వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 28 నవంబర్ 2024

## ఇస్తిమా ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి మండిపల్లి

**రాయచోటి, నవంబరు 27, ప్రభాతవార్త:**

అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి నియోజకవర్గం చిన్నమండెం పరిధిలోని తూర్పుపల్లె ప్రాంతంలో డిసెంబరు 7, 8 తేదీల్లో ముస్లింలు సంప్రదాయంగా జరుపుకునే ఆధ్యాత్మిక ప్రార్థనల కోసం పవిత్రమైన ఇస్తిమా ప్రాంగణం ఏర్పాట్లను మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పరిశీలించారు.



## నేడు కొండాపురం మండల వ్యాప్తంగా 144 సెక్షన్

**కొండాపురం, నవంబరు 27, ప్రభాతవార్త :**



కొండాపురం మండల వ్యాప్తంగా గురువారం 144 సెక్షన్ అమలులో ఉంటుందని కొండాపురం సీఐ మహమ్మద్ రఫీ, ఎస్సై రుషికేశ్‌రెడ్డి తెలిపారు. వారు తెలిపిన మేరకు.. గత రెండు రోజుల నుండి ఎర్రగుంట్ల మండలంలోని ధర్మల్ పవర్‌ప్లాంటు వద్ద ఫ్లైయాష్ లోడింగ్ విషయమై తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డిలకు గొడవ నడుస్తుండడంతో మండల వ్యాప్తంగా 144 సెక్షన్ విధించినట్లు తెలిపారు. అలాగే తాడిపత్రి నుండి ఫ్లైయాష్ లోడింగ్‌కు నాలుగు లారీలు వెళ్లడం.. అక్కడ లోడింగ్ చేయకపోవడంతో జేసీ ప్రభాకర్‌రెడ్డి ధర్మల్‌కు వెళ్తున్నారన్న సమాచారంతో తాళ్లప్రొద్దుటూరు, సుగుమంచిపల్లె చెక్‌పోస్టు వద్ద కూడా పోలీసులు భారీగా మోహరించినట్లు వారు తెలిపారు.

# నాగుల చెరువు తూము, షెట్టర్లు మాయం

: రోడ్డు విస్తరణలో తూములు, షెట్టర్లు ధ్వంసం : వృధాగా పోతన్న నీరు : పట్టించుకోని నీటి పారుదలశాఖాధికారులు : ఆందోళన చెందుతున్న రైతులు

**బద్వేలు , నవంబర్ 27 (ప్రభాతవార్త):**

పట్టణ నడిబొడ్డున ఉన్న నాగుల చెరువు అభివృద్ధికి పాటుపడవలసిన అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం కారణంగా రైతులు ఆందోళన చెందుతునా న్నరు. రోడ్డు విస్తరణలో భాగంగా నాగులచెరువు నుంచి రోడ్డు పనులు జరుగుతున్నప్పుడు చెరువుకు ఉన్న తూములను ధ్వంసం చేశారు. తర్వాత తూముకు సంబంధించిన సామాగ్రి కొద్దిరో జులకే మాయమయ్యాయి. షటర్లు, రాడ్లు, ఇతర సామాగ్రి ఒకటి కూడా కనపడకపోగా వాటిని ఎవరో మాయం చేసినట్లు స్పష్టంగా కనపడుతోంది. ఈ మధ్య కురిసిన వర్షాలకు వల్లెలవారిపల్లె, రాచ్చె రువు ప్రాంతంలోని కొండ ప్రాంతం నుంచి నీరు నాగుల చెరువుకు నీరు పెద్ద ఎత్తున చేరాయి. తూములకు సంబంధించిన షెట్టర్లు మా యం కావడంతో ఈ మధ్యకాలంలో చెరువుకు చేరిన నీరంతా పంట పొలాలోనుంచి కాలువ గుండా బయటకు వెళ్లిపోతున్నాయి. దీనికి తోడు నేషనల్ హైవే కింద పనిచేసే కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వలన నా గులచెరువు అలుగు వద్ద కట్టడాలు పూర్తిగా ధ్వంసం కావడంతో నీరువెళ్లే మార్గం లేక బ్రిడ్జి కింద పిల్లర్ల వరకు చేరుతున్నాయి. నీరు వృధాగా పోతుండడం వలన నాగులచెరువు ఆయకట్టు రైతులు ఆం దోళనకు గురవుతున్నారు. చెరువు కింద వందల ఎకరాల పంట పొలాలు ఉన్నప్పటికీ ఈ నీటినే రైతులు వాడుకుని పంటలు సాగు చేస్తారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా పోతుందని నీరంతా వృదాగాపోతే మళ్లీ సంవత్సరం వరకు ఎలాంటి పంట సాగు చేయ లేని దుస్థితి ఏర్పడుతుందన్నారు. రోడ్డు పనులు జరిగేటపుడే నీటి పారుదల శాఖాధికారులు చర్యలు తీసుకుని ఉంటే ఈ రోజు ఈ పరిస్థి తి వచ్చేది కాదని, వారి నిర్లక్ష్యం వలనే రైతుల కంట కన్నీరు వచ్చే



పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన చెందుతున్నారు. చెరువులకు సంబంధించిన అభివృద్ధిలో నీటి పారుదలశాఖాధికారుల నిర్లక్ష్యం ఈ చెరువును చూస్తేనే కనిపిస్తుంది. రోడ్డు పనులు చేసే కాంట్రాక్టర్లు, నీటి పారుదలశాఖాధికారులు కుమ్మక్కైనట్లు గా వార్తలు వినిపిస్తున్నాయి. కాకపోతే తూములు ధ్వంసం చేసి ఇన్ని రోజులు అవుతున్నా పట్టించుకోకపోవడమే కాకుండా, చర్యలు తీసుకోవడంలో వెనకడుగు వేస్తూ తూముల షెట్టర్లు పోయినా మాకు తెలియదన్నట్లుగా రైతులు, నీటి సంఘం నాయకులు మండిపడుతున్నారు. ఈ మధ్యకాలంలో మాజీ నీటి సంఘం నాయకులు సింగసాని శివయ్య ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. అయినప్పటికీ అధికారులలో చలనం లేదని, ఇన్ని రోజులు అవుతున్నా పట్టించుకోవడం లేదని , దీని వలన వందల ఎకరాల ఆయకట్టు బీడు భూములుగా



మారే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికి కూడా తూములషెట్టర్లు మాయమైనా వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు.

**అధికారుల నిర్లక్ష్యం:**

రోడ్డు పనులలో నాగుల చెరువు తూములు ధ్వంసమైనా తర్వాత షెట్టర్లు మాయమైనా అధికారులు పట్టించుకోకపోవడం వలన రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మాజీ నీటి సంఘం నాయకులు శివయ్య అన్నారు. దీనివలన ఎన్నో రోజులుగా నీటికోసం ఎదురు చూసిన రైతులు ఈరోజు చెరువుకు పై భాగం నుంచి నీరు వస్తున్నప్పటికీ తూముల షెట్టర్ లేకపోవడంతో నీరంతా వృధాగా పోతుందని దీనివలన రైతులకు నష్టమని అధికారులు కూడా పట్టించుకోవడం

## పల్లె పండుగ...

# సిసి రోడ్ల నాణ్యతలో రాజీ పడరాదు

ఆదర్శ పాఠశాలలో మెరుగైన నిర్వహణ చేయాలి

జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**కె.వి.పల్లి, నవంబరు 27, ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన సీసీ రోడ్ల నాణ్యతలో రాజీ పడకుండా త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కంభంవారిపల్లె (కె.విపల్లి) మండలం వంకర వడ్డిపల్లి గ్రామం సొరకాయల పేట పంచాయతీలో సీసీ రోడ్డు పనులను డ్వామా పీడీ, ఎంపీడీఓ, ఏపీఓ, ఏఈలతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. రహదారి నాణ్యత, పొడవు వెడల్పు, అంచనా ఖర్చు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రూ.8 లక్షల ఖర్చుతో రహదారి నాణ్యత ఎం 30తో ప్రధాన రహదారి 164 మీటర్ల పొడవు, వెడల్పు 3.75 మీటర్లతో నిర్మిస్తున్నట్లు అధికారులు కలెక్టర్కు వివరించారు. పనుల నాణ్యతలో ఎక్కడ రాజీపడరాదని కలెక్టర్ పేర్కొన్నారు. అంతకు ముందుగా మండలంలోని ఏపి మోడల్ స్కూల్ ను కలెక్టర్ సందర్శించి తనిఖీ చేశారు. పాఠశాల నిర్వహణపై ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులతో సంభాషించారు. ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల హాజరు గురించి ఆరా తీశారు. అలాగే పాఠశాలలో అపార్ ఐడి జనరేషన్ స్థితిని అడిగి తెలుసుకున్నారు. అపార్ లేని వారందరికీ త్వరితగతిన అపార్ ఐడి జనరేట్ చేయాలని పంచాయతీ కార్యదర్శి, విఆర్వో, ఎంఈఓ, పాఠశాల హెచ్‌ఎం లను ఆదేశించారు. అనంతరం వివిధ అంశాలలో పలు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, డ్వామా పిడి వెంకటరత్నం, తాసిల్దార్, ఎంపీడీవో, ఎంఈఓ, పాఠశాల హెచ్‌ఎం, టీచర్లు, ఇతర మండల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప స్వామి అంబులం పూజ

**లక్కిరెడ్డిపల్లి : నవంబర్ 27,ప్రభాతవార్త**



అనంతపురం గ్రామంలో వెలిసి ఉన్న గంగమ్మ తల్లి ఆలయం నందు బుధవారం రాత్రి వేణు వెంకటరమణ వెంకటేష్ గురుస్వాముల ఆధ్వర్యంలో అనంతపురం ఈడిగ పల్లె చెందిన అయ్యప్ప స్వామి భక్త బృందం అంగరంగ వైభవంగా అంబులంపూజను నిర్వహించారు అధ్వర్యంలో అంబులం పూజ నిర్వహించారు గురు స్వాములు అందరూ శాస్త్రోక్తంగా అయ్యప్ప స్వామికి అభిషేక కార్యక్రమాలను నిర్వహించారు. అంబులం పూజ కార్యక్రమం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపం భక్తులను బాగా ఆకట్టుకొంది. అయ్యప్పకు వినాయకునికి, సుబ్రమణ్యం స్వామి విగ్రహాలు ప్రత్యేక అలంకరణ చేశారు. అయ్యప్ప స్వామి గురు స్వాముల భక్తి పాటలతో అనంతపురం గంగమ్మ తల్లి ఆలయము చుట్టుపక్కల పులకరించింది. అంబులం పూజలో ఏర్పాటు చేసిన 18 మెట్ల మండపం అయ్యప్ప స్వామి భక్తులను ఎంతగానో ఆకర్షించింది. పూజ అనంతరం కార్యక్రమం నిర్వహించిన కుటుంబ సభ్యులు స్వాములకు బిక్ష ను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మనీ, అంజి, అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మూగజీవుల మరణ వేదన

వేధిస్తున్న మందుల కొరత.... రోధిస్తున్న బాధితులు.

లోపించిన వైద్య సిబ్బంది పర్యవేక్షణ.. జిల్లా అధికారులు స్పందించాలంటున్న బాధితులు.

**చిట్వేలి, నవంబర్ 27, ప్రభాతవార్త:**



చలికి వర్షాలు తోడవడంతో చిట్వేలి మండల వ్యాప్తంగా గొర్రెలు, మేకల మరణ వేదన భాదిస్తూ ఉంది. పిపి ఆర్,నోటి పుండ్లు, ఊపి రాడకపోవడం లాంటి వింత వ్యాధులతో కేవలం రెండు,మూడు రోజుల అనారోగ్యంతో పదుల సంఖ్యలో మూగజీవులు మృత్యుకు చేరువవుతున్నాయి. గతంలో పిపిఆర్ వ్యాధికి ముందస్తు టీకాలు వేసినప్పటికీ ఫలితం లేకపోయిందని బాధితులు వాపోతున్నారు. గత కొద్ది రోజులుగా మండల సమీపంలోని అనుంపల్లి గ్రామంలో ఓ వ్యక్తికి చెందిన 15 మేకులు మరణించడంతో ఉన్న మేకలను సగం ధరకే విక్రయించి బోరుమంటున్నారు. ఇదే కోవలోనే పలు కుటుంబాలు ఆ గ్రామంలో పలు మేకలను కోల్పోయి ఉన్న వాటిని తక్కువ ధరకే విక్రయించామని రోదిస్తున్నారు. రాజుకుంట గ్రామంలోనూ ఇదే తంతు కొనసాగుతోంది. ప్రభుత్వం తీసుకొచ్చిన 1962 వాహానానికి ఫోన్ చేస్తే తమ ఇబ్బంది తీరుతుందని భావిస్తున్నా ఫలితం ఉండడం లేదని పలువురు అంటున్నారు. స్థానిక పశువైద్యశాలలో మందులు కొరత తీవ్రంగా ఉంది. ఎలాంటి మందులు లేకపోవడంతో తాము ఏమి చేయాలాని వైద్యులు, సిబ్బంది వాపోతున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఆరు నెలలు గడుస్తున్నా మందులు కేటాయింపులో సత్వర చర్యలు తీసుకోలేదని విమర్శలు లేకపోలేదు. అత్యవసర నిధులు కేటాయించి మూగజీవుల ప్రాణాలను కాపాడాల్సిన ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు వరకు వేచి ఉండడం సభభేనా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. మేకలను పోషించి పలు కుటుంబాలు జీవనాన్ని పొందుతున్నారు. తక్కువ మొత్తంలో పశువులకు భీమా పొందే అవకాశం ప్రభుత్వం కల్పించినప్పటికీ అమలు చేయడంలో అధికారులు శ్రద్ధ చూప లేదన్న విమర్శలు వినబడుతున్నాయి.జిల్లా అధికారులు తక్షణమే స్పందించి మూగజీవుల మృత్యువాత నివారణ చర్యలు చేపట్టాలని, మందుల కొరతను అధికమించాలని బాధితులు కోరుతున్నారు. మండలంలో ఇంత ఇబ్బంది ఉన్ననూ వైద్య అధికారిని భువనేశ్వరి మా దృష్టికి రాలేదని పేర్కొనడం గమనార్హం.

# శివపార్వతుల కల్యాణ మహోత్సవం

**కమలాపురం, నవంబరు 27, ప్రభాతవార్త:**



కార్తీక మాసోత్సవాన్ని పురస్కరించుకొని కమలాపురం మండల పరిధిలో పెద్దచెప్పలి గ్రామంలో శివాలయంలో శివపార్వతుల శ్రీదేవి భూదేవి చెన్నకేశవ కల్యాణ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కల్యాణ మహోత్సవాన్ని ఒకే వేదికపై నిర్వహించడం ఇక్కడి ప్రత్యేకత. ఆలయ ఛైర్మన్ ఆకుల నరేంద్ర, స్థానిక టీడీపీ నాయకులు సుధాకర్ ఆధ్వర్యంలో కల్యాణ మహోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకలో ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి, ఆయన తల్లి సరలమ్మలు పాల్గొన్నారు. స్వామి వారి కల్యాణోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వాహకులు దాతల సహకారంతో మధ్యాహ్నం ప్రసాద వితరణ అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కల్యాణ మహోత్సవంలో గ్రామ ప్రజలు, భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

## యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి

**ఓబులవారిపల్లె, నవంబరు 27, ప్రభాతవార్త:**



రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఉన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చొరవ చూపాలని ఏపీ రాష్ట్ర సీఎం నారా చంద్రబాబునాయుడును అన్నమయ్య జిల్లా అర్బన్ డెవలప్‌మెంట్ ఛైర్మన్ ముక్కా రూపానందరెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన వినతి పత్రం ద్వారా కోరినట్లు తెలిసింది. నిరుద్యోగ యువతతో పాటు కోడూరులో ఉన్న ఆర్టీసీ బస్టాండు డ్రైనేజీ, రైల్వేకోడూరు, వెంకటగిరి డబుల్ రోడ్డు, గాలేరి నగరి కాలువ పూడికతీత పనులు తదితర సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం ద్వారా సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించి రైల్వేకోడూరు నియోజకవర్గాన్ని దిన దినాభివృద్ధి చేసే విధంగా హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది.

## ట్రాఫిక్ సిగ్నల్ మరమ్మతులకు శంకర్‌రెడ్డి సహకారం

:స్వంత నిధులతో సిగ్నల్ మరమ్మతులు

**బద్వేలు అర్బన్ , నవంబర్ 27 (ప్రభాతవార్త):**



పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న ట్రాఫిక్ సిగ్నళ్లు గత కొద్ది రోజులుగాపనిచేయకపోవడంతో వాహనదారులు చాలా ఇబ్బందికి గురయ్యారు. నిత్యం రద్దీగా ఉన్న నాలుగురోడ్ల కూడలిలో ప్రజలు ఇబ్బందులకు గురవుతుంటే మానవతాదృక్పదంతో నోబుల్ శంకర్‌రెడ్డి స్వంత ఖర్చులతో ట్రాఫిక్ సిగ్నల్స్ మరమ్మతులు చేపట్టారు. అధికారులు పట్టించుకోకపోవడంతో పట్టణంలో ట్రాఫిక్ పెరిగిన నేపథ్యంలో నిత్యం ఎక్కడోచోట ప్రమాదాలు జరుగుతున్న పరిస్థితులలో ట్రాఫిక్ సిగ్నల్స్ తప్పవని గమనించిన శంకర్‌రెడ్డి స్వంత నిధులతో మరమ్మతులు చేపట్టడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత వారం రోజుల క్రితం ట్రాక్టర్, లారీ ఢీకొన్న నేపథ్యంలో ఎలాంటి ప్రమాదం జరగకపోయినా వాహనాలు మాత్రం దెబ్బతిన్నాయి. వీటన్నిటి దృష్ట్యా ట్రాఫిక్‌సిగ్నల్ ముఖ్యమని తెలుసుకున్న శంకర్‌రెడ్డి మరమ్మతులు చేపట్టడం జరిగింది. ఈ విషయమై పలువురుశంకర్‌రెడ్డి కి కృతజ్ఞతలు మరియు అభినందనలు తెలిపారు.

## వెంకయ్యనాయుడును కలిసిన పారిశ్రామికవేత్త

**బద్వేలు అర్బన్,నవంబర్ 27 (ప్రభాతవార్త) :**



బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడును బుధవారం హైదరాబాదులోని ఓ వివాహ వేడుకకు హాజరయ్యారు. అదే వేడుకకు హాజరైన బద్వేలుమున్సిపాలిటీ పరిధిలోని బోవిళ్లవారిపల్లె గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్తలు సానపురెడ్డి రామగోపాల్‌రెడ్డి ,సానపురెడ్డి రాధాక్రిష్ణారెడ్డి లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనతో వారు పలువిషయాలపై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాల వలన పేదలు ఎంతో అభివృద్ధిచెందుతున్నారని, బీజేపీ పాలనతో అన్ని దేశాలు భారతదేశం వైపు చూస్తున్నాయనడంలో ఎలాంటి సందేహం లేదనిఆయనకు తెలిపారు. ప్రజలు మరింత ఆర్థికాభివృద్ధి సాధించేలా ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడంతోపాటు డిజిటల్ ఇండియా అభివృద్ధికి మరింత దోహదపడాలని కోరడంతో పాటు బద్వేలు చుట్టుపక్కల సమస్యలు మరియు పారిశ్రామిక అంశాలపై ఆయనతో చర్చించారు.

## బాలికల సంరక్షణపై విద్యార్థులచే ర్యాలీ

**రామసముద్రం, నవంబర్ 27 ప్రభాతవార్త :**



బాల్య వివాహాలతో అనేక కష్టాలు కలుగుతాయని ఎంపిడిఓ భానుప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో ర్యాలీగా అంబేద్కర్ సర్కిల్ వరకు మానవహారం నిర్వహించారు. బాలికలపై జరుగుతున్న అరాచకాలను అరికట్టేలా అవగాహన కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ భానుప్రసాద్, సిడిపిఓ సుజాత, ఎంఈఓ హేమలత, ప్రిన్సిపాల్ చిట్టిబాబు, హెచ్‌ఎం చిట్టిబాబు, సంఘమిత్రాలు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మండలంలోని రెవెన్యూ కార్యాలయంలో బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నిర్మలా దేవి మాట్లాడుతూ బాల్యవివాహాల నిర్మూళనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. మైనర్లకు వివాహం చేయడం చట్టరీత్యా నేరం అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నిర్మలాదేవి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంక్ ఆవరణంలో

# పిచ్చి మొక్కలు తొలగించి పరిశుభ్రంగా వుంచండి

మునిసిపల్ కమీషనర్ వి.వి.నరసింహరెడ్డి

**బద్వేల్ అర్బన్ నవంబర్ 27 ప్రభాతవార్త :**

మార్థోమనగర్ నగర్ వాటర్ ట్యాంక్ పరిధిలోని అన్నీ వీధులకు ఒకటో తేదీ నుండి రోజు మార్చి రోజు నీటి సరఫరా చేస్తామని కమీషనర్ వాకమల నరసింహారెడ్డి తెలిపారు, అందులో భాగంగా బుధవారం వాటర్ ట్యాంక్‌ను పరిశీలించారు.పిచ్చి మొక్కలు తొలగించి పరిశుభ్రంగా ఉంచాలన్నారు,ఎలాగూ నీటి సౌలభ్యం వుంటుంది కాబట్టి కూరగాయల మొక్కలు నాటాలని సిబ్బంది కి తెలిపారు,పట్టణ పరిశుభ్రతకు ప్రతిఒక్కరూ తోడ్పడవలసినది గా విజ్ఞప్తి చేయడమైనది,అదే విధంగా పురపాలక సంఘానికి చెల్లించవలసిన అన్నీ రకాల పన్నులు సకాలంలో చెల్లించాలని కోరారు,ఈ కార్యక్రమంలో కమీషనర్ తో పాటు మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ మహేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

**కూరగాయల మార్కెట్ వద్ద పరిశుభ్రత పాటించాలి :**

పోరుమామిళ్ల రోడ్డు నందు కూరగాయల మార్కెట్లో వ్యాపారం ప్లాట్ఫారం కంటే ముందుకు తాత్కాలిక నిర్మాణాలు ఏర్పాటు చేసుకోవడం వలన ప్రజలకు అసౌకర్యంగా ఉందని మున్సిపల్ కమిషనర్ నరసింహరెడ్డి తెలిపారు, తాత్కాలిక నిర్మాణాలు అనగా తడికలతో గోన సంచులతో కట్టి ఉన్నారని వాటిని తక్షణమే తొలగించాలని మార్కెట్ లోపల చాలా అపరిశుభ్రంగా ఉందని మూత్రం కూడా అక్కడే చేయడం జరుగుతుందని అలా చేయకుండా పరిశుభ్రంగా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని సిబ్బందిని సూచించడం జరిగింది, మార్కెట్కి ఎదురుగా ఉండే సులబ్ కాంప్లెక్స్ 24 గంటలు అందుబాటులో ఉంటున్నారు వాడుకోవాలని తెలిపారు. మార్కెట్ బయట ప్రాంతంలో పోలీసులు వారు సూచనలు ప్రకారం తోపుడుబండ్లు ఏర్పాటు పెట్టుకోవాలన్నారు, మార్కెట్ లోపల గాని బయట గాని మరి పరిసరాల ప్రాంతాలు గాని అపరిశుభ్రం చేయరాదని కమిషనర్ సూచించారు, ఈ కార్యక్రమంలో కమిషనర్ తో పాటు ప్రజా ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు



## గ్రామ సచివాలయం ఆకస్మిక తనిఖీ చేసిన డీపీవో

**సిద్దవటం, నవంబరు 27, ప్రభాతవార్త:**



మండలంలోని మాధవరం-1 గ్రామ సచివాలయాన్ని బుధవారం జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మి ఆకస్మిక తనిఖీ చేసి పలు ఫైళ్లను చూసి సిబ్బంది వివరాలు సేకరించారు. విధి నిర్వహణలో అలసత్వం చేస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె బుధవారం మాట్లాడుతూ పంచాయతీలలో భాగంగా 30వ తేదీ లోపు ఆన్‌లైన్ ప్రక్రియ తప్పనిసరి అని గ్రామంలో నీటి సమస్య లేకుండా చూడాలని ప్రతి రోజు పారిశుద్ధ్య కార్మికులు వీధులను, రోడ్లను శుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణాధికారి మొహతాజ్ యాస్మిన్, కార్యదర్శి లక్ష్మీ నరసయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కిషోరి వికాసం

**రాజుపాళెం,నవంబరు27,ప్రభాతవార్త.**




కిషోరబాలికల పౌష్టికాహారం, ఆరోగ్యం, విద్య, వివాహం విషయంలో ప్రభుత్వం కల్పించు వారి భవిష్యత్ కార్యక్రమాలపైన వారికి, తల్లితండ్రులకు అవగాహన కల్పించాలి అని ఎంపిడిఓ రమణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో బుదవారం కిషోరివికాసం శిక్షకుల శిక్షణాకార్యక్రమం ఎంపిడిఓ రమణారెడ్డి ఆధ్వర్యంలో జరిగినది.గ్రామాలలో కిషోరబాలికల పోషణ,శారీరకమార్పులు,వారిలో కలిగే భయం గురించి వివరించాలని,వారికోసం ప్రభుత్వం చేపట్టే పథకాలు వాటి ఆవశ్యకతను, బాల్యవివాహాలు, ఫోక్సో చట్టం గురించి అంగన్‌వాడి కార్యకర్తలకు,మహిళాపోలీసులకు,వేల్ఫేర్ అసిస్టంట్‌లకు,నోడల్ ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దర్ వెంకటేశ్వర్లు,డాక్టరు నిఖిల,యస్ఐ కత్తి వెంకటరమణ, ఇఓపిఆర్‌డి షాకీర్‌ఆలీఖాన్,వెలుగు ఏపియం సుజాత,ఐసిడియస్ సూపర్‌వైజర్లు విజయ, తదితరులు పాల్గొన్నారు.

## టక్కోలు అంగన్‌వాడీ సెంటర్ ఆకస్మిక తనిఖీ

**సిద్దవటం, నవంబరు 27, ప్రభాతవార్త:**



సిద్దవటం మండలం టక్కోలి గ్రామ పంచాయతీలోని అంగన్‌వాడీ స్కూలును బుధవారం స్టేట్ మానిటరింగ్ పర్సన్ అంకిత తనిఖీ చేశారు. అందులో భాగంగా అంగన్‌వాడీ స్కూలులో ఉన్న సమస్యలను అలాగే న్యూట్రిషన్ ఇంప్లిమెంటేషన్ మరియు అయోడిన్ లోపాలను గుర్తించి వాటికి మెరుగైన ఇంప్లిమెంటేషన్‌ను తెలియజేశారు. అంగన్‌వాడీ స్కూలులో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకును ఇన్‌స్టిట్యూషన్ ఫర్ గ్లోబల్ డెవలప్‌మెంట్ వారు విజిట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు కార్యదర్శి నాగమునిరెడ్డి, అంగన్‌వాడీ టీచర్, జిల్లా కోఆర్డినేటర్ రంప నరసింహులు, సర్పంచ్ రెడ్డమ్మ, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా పూర్తి చేయండి

**తంబళ్లపల్లె, నవంబరు 27, ప్రభాతవార్త:**

తంబల్లపల్లె మండలంలో అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా పూర్తి చేయాలని హౌసింగ్ డీఈ వెంకటరెడ్డి లబ్ధిదారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన కొటాల ఆర్ఎన్ తాండా లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి లబ్ధిదారులు శరవేగంగా పూర్తి చేయాలని సూచించారు. మండలంలో గతంలో ఇళ్ల మంజూరు కానీ అర్హులైన లబ్ధిదారులు పక్కా గృహాల కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆయన వెంట హౌసింగ్ ఏఈ సుజాత, ఇంజనీరింగ్ అసిస్టెంట్ శేషాద్రి, ఇళ్ల నిర్మాణాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మెలకువలు పాటిస్తేనే వ్యవసాయం లాభసాటి



చిట్వేలి, నవంబర్ 27,ప్రభాతవార్త:

సాంకేతికతో కూడిన మెలకువలు పాటిస్తే వ్యవసాయం లాభ సాటిగా ఉంటుందని మండల వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు సందీప్, ఆషియాలు అన్నారు. బుధవారం పొలంపిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా రా జుకుంట, ఈడిగపల్లె గ్రామ సచివాలయాలలో రైతులకు నూతన వ్యవసాయ పద్ధతుల గురించి అవగాహన కల్పించారు.అలాగే ట్రైకోడర్మావిరిడీ మరియు ఫాస్ఫరస్ సొల్యూబొరైజ్ బ్యాక్టీరియా(పిఎస్ బి)ఎరువులు సబ్సిడీ ధరలో అందుబాటులో ఉన్నాయన్నారు.ఆయిల్ పామ్ సాగు మరియు మామిడి పంటల సాగు గురించి ఉద్యాన అధికారిని ఆషియా రైతులకు క్లుప్తంగా వివరించారు. పంచాయతీ కార్యదర్శి రమణయ్య,రైతులు,గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీరామ్ నాయక్ మరియు ఉద్యాన సహాయకులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు సాంఘిక దురాచారం

పుల్లంపేట :నవంబర్ 27 (ప్రభాతవార్త)



బాల్యవివాహాలు ఒక సాంఘిక దురాచారం నేరం అంటూ బాల్య వివాహాలకువ్యతిరేకంగా శివ పార్వతి విద్యాసంస్థలు ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆ విద్యాసంస్థల కరస్పాండెంట్ అయినటువంటి సోము బాలాజీ బాబు హాజరై కంటికి రూపం ఇంటికి దీపం మమతకు అపురూపం నిండు గుండెకు ఆడపిల్ల మని దీపం అని అంటూ ఆయన పేర్కొన్నారు బాల్యవివాహాలు బాలిక విద్యా రక్షణ ఆరోగ్యం మరియు అభివృద్ధికి ఆటంకమే కాకుండా వారి కళలను సహకారం చేసుకునే అవకాశాలను దూరం చేస్తుంది ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. విద్యార్థిని విద్యార్థులు చేత ఉపాధ్యాయుల చేత బాలాజీ బాబు ప్రతిజ్ఞ చేయించారు. ఈ ప్రతిజ్ఞలో బాలవివాహాలకు వ్యతిరేకంగా సాధ్యమైన ప్రతి ప్రయత్నం చేస్తామని నా కుటుంబ నా పరిసరాలు నా గ్రామం లో బాలవివాహాలు జరగకుండా చూస్తామని బాల్య వివాహం జరగడానికి చేసిన ఏ ప్రయత్నం అయినా పంచాయతీ మరియు ప్రభుత్వ అధికారులకు తెలియజేస్తామని బాలల విద్య మరియు భద్రత కోసం గళాన్ని వినిపిస్తామని బాల్య వివాహరహిత ఆంధ్ర ప్రదేశ్ సహకారానికి మా మద్దతిస్తామని వారన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థుల విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శిపై డిఎల్‌పిఓ విచారణ



పుల్లంపేట: నవంబర్ 27 (ప్రభాతవార్త)

అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలం కొత్తపేట గ్రామపంచాయతీ పరిధిలో రాజారెడ్డి కాలనీలో నివాసం ఉంటున్న పంచాయతీ కార్యదర్శి రంగాల పెంచలయ్య పై హ్యూమన్ రైట్స్ కమిషన్ నుంచి వచ్చిన అర్జీపై బుధవారం రాజంపేట డివిజనల్ పంచాయతీ అధికారి ఎస్ మస్తాన్వలి విచారణ నిర్వహించడం జరిగింది. హ్యూమన్ రైట్స్ కమిషన్కు పెంచలయ్య పై ఫిర్యాదు చేయడంతో ఆ ఫిర్యాదుపై విచారణ అధికారిగా డిఎల్‌పిఓ ను నియమించడంతో ఆయన బుధవారం రాజారెడ్డి కాలనీ చేరుకొని పెంచలయ్య నివాసం వద్ద విచారణ నిర్వహించినట్లు ఎంపీడీవో కార్యాలయ అడ్మినిస్ట్రేటర్ అధికారి శ్రీధర్ రెడ్డి తెలిపారు.

## పజలకు సేవ చేయడం అభినందనీయం



వీరబల్లి, నవంబర్ 27, ప్రభాత వార్త:

గ్రామాల్లో ఉచిత వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి పేదలకు కార్పొరేట్ వైద్యం అందజేయడం అభినందనీయమని సానిపాయి సర్పంచి నేతి ఆంజనేయులు అన్నారు. బుధవారం మండలంలోని సానేపాయ గ్రామపంచాయతీలో ఆ గ్రామ సర్పంచ్ నీతి ఆంజనేయులు ఆధ్వర్యంలో గ్రామ సచివాలయంలో తిరుపతిలోని రమాదేవి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వారిచే ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు వైద్యం చేసి, శస్త్ర చికిత్సలుకు ఉచితంగా తీసుకెళ్లడం మరియు అన్ని ఖర్చులతో వారికి ఛస్త్ర చికిత్సలు చేసి తిరిగి గ్రామాలలో వదిలిపెట్టడం అభినందనీయమన్నారు. ఉచిత వైద్య శిబిరానికి సుమారు 200 మంది వరకు హాజరు కాగా అందులో 100 మందికి శస్త్ర చికిత్సలు అవసరమని తిరుపతిలోని రమాదేవి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి తీసుకెళ్లారని చెప్పారు. ఈ వైద్య క్యాంపులో రమాదేవి మల్టిస్పెషాలిటీ వైద్యులు రోహిని పవన్కుమార్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారన్నారు.

## జగనన్న లాగా
## చంద్రబాబునాయుడు పథకాలు ఇవ్వలేదు

రాయచోటి, నవంబరు 27, ప్రభాతవార్త:

జగనన్న పాలనలో లాగా చంద్రబబాబు ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు మాకు అందడం లేదంటూ వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి ఎదుట రాయచోటి మండలం గుంటిమడుగు హరిజనవాడలోని దళిత వాడ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం రాయచోటి మండలం గుంటిమడుగు, హరిజనవాడలో మాజీ ఎంపీపీ పోలు సుబ్బారెడ్డి, మండల బీసీ నాయకుడు పల్లపు రమేష్, స్థానిక నాయకులతో కలిసి శ్రీకాంత్‌రెడ్డి ప్రజలతో మమేకమయ్యారు. ఈ ప్రభుత్వంలో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని అలాగే ఆడబిడ్డ నిధి ద్వారా రూ.10వేలు ఇస్తామని ఇవ్వలేదని తల్లికి వందన (అమ్మఒడి) పంగనామాలు పెట్టారని నిరుద్యోగ భృతి లేదని శ్రీకాంత్‌రెడ్డి ఎదుట వాపోయారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు రమణారెడ్డి, మాజీ సర్పంచ్ ఖాదర్‌వలీ, శేఖర్‌రెడ్డి, రెడ్డప్పరెడ్డి, బాబు, కౌన్సిలర్ కసిరెడ్డి వెంకట నరసింహారెడ్డి, కుమ్మర సంఘ జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర, సుబ్బారెడ్డి, జుల్ ఫకీర్, దర్బార్, జల్లార్, ఆంజనేయులు, ఖాదర్‌బాషా, మాజీ డీలర్ రమణ, మనోహర్, రాజా, వీరాంజనేయులు, వెంకటరమణ, బర్సీ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి రాంప్రసాద్ రెడ్డికి వినతి పత్రం

రాయచోటి నవంబర్ 27,ప్రభాతవార్త:



పట్టణ పరిధిలోనే అబ్బవరం గ్రామపంచాయతీ గంగోత్రి కాలనీ అభివృద్ధి కోసం జనసేన నాయకులు రెడ్డిప్రసాద్ నాయుడు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి కాలనీ సమస్యలపై వినతి పత్రం అందజేశారు 2009లో కాలనీ ఏర్పడిందని అభివృద్ధికి నోచుకోలేదని ఎంతో మంది అధికారులకు వినతిపత్రం సమర్పించిన ప్రయోజనం లేదని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు తమ కాలనీలో చాలా సమస్యలు ఉన్నాయని ఇంటింటికి త్రాగునీటి కులాలలో సిసి రోడ్లు కూడా వేయలేదని పదమూడు సంవత్సరాల నుండి అభివృద్ధి కి నోచుకోలేదని వారు తెలిపారు కూటమి ప్రభుత్వంలోనైనా మన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి మా కాలనీ అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు మంత్రి వినతిపత్రాన్ని పరిశీలించి సానుకూలంగా స్పందించి కాలనీ అభివృద్ధికి తోడ్పడుతానని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో నాగేంద్ర మధు చిన్న రెడ్డయ్య రమేష్ ఉదయ్ పాల్గొన్నారు.

## స్మశాన వాటికలపై సమగ్ర సర్వే నిర్వహించండి



ప్రొద్దుటూరు రూరల్, నవంబర్ 27,ప్రభాతవార్త:

మండల పరిధిలోని గ్రామపంచాయతీలో పరిధిలో ఉన్నటువంటి స్మశాన వాటికలను పూర్తిగా సర్వే చేసి వాటికి హద్దులు గుర్తించి ప్రహరి గోడ నిర్మించాలని ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి ఆదేశించారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ప్రొద్దుటూరు మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలలోని స్మశానవాటికలపై పలు ఫిర్యాదులు వస్తున్నాయని వాటి సత్వర పరిష్కారానికి గ్రామ పంచాయితీ కార్యదర్శులు సమగ్ర సర్వే నిర్వహించాలన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లోని వీధి దీపాలు రహదారుల పరిస్థితిపై సంబంధిత శాఖ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ జడ్పీ చైర్మన్ జస్ట్ అదిశారద, మండల అధ్యక్షులు శేఖర్, ఎంపీడీవో సూర్యనారాయణ రెడ్డి, ఎమ్మార్వో అధికారులు, ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు.

## కురబలందరినీ ఐక్యం చేద్దాం

వాల్మీకిపురం, నవంబరు 27 ప్రభాతవార్తః



రాష్ట్రంలోని కురబలందరిని ఐక్యంగా ముందుకు తీసుకెల్లేందుకు తమవంతు కషిచేస్తామని తెదేపా రాష్ట్ర కురబకార్పోరేషన్ డైరెక్టర్ మాజీ జడ్పీటీసీ సభ్యులు వల్లిగట్ల వెంకటరమణ అన్నారు. బుధవారం రాష్ట్ర రాజధాని అమరావతి ప్రాంతంలోని గొల్లపూడి బీసీ సంక్షేమ భవన్‌లో రాష్ట్రకురబ కార్పోరేషన్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన దేవేంద్రప్పను బీసీ కార్పోరేషన్ ఈడీ తనూజాలను ఆశాఖ డైరెక్టర్లతో కలిసి శాలువ కప్పి, పుష్పగుచ్చం అందించి కతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలోని కురబలంతా ఐక్యంగా ఒక తాటిపైకి తీసుకొచ్చి కురబల హక్కుల పరిరక్షణతో పాటు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులందరికి అందేవిధంగా డైరెక్టర్లంతా కలిసి కట్టుగా పనిచేయాలని తమకు ఛైర్మన్ సూచించినట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో బీసీ కార్పోరేషన్ ఈడీ, డైరెక్టర్లు ఉయ్యాల రమణ,సుబ్రహ్మణ్యం గౌడ్, రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రబీ పంటలు నమోదు చేసుకోండి

దువ్వూరు, నవంబర్ 27, ప్రభాతవార్త:



రైతులు రబీ సీజన్‌లో సాగు చేసిన పంటలను పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అమర్‌నాథ్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని మూడిళ్ల పల్లె, రాంసాయి నగర్ గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వరి, మినుము పంటలను పరిశీలించి తెగుళ్లను వివరించారు. ఈ కార్యక్రమంలో వీఏఓ సమీరా, సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భవ ఆరోగ్య సేవలు తనిఖీ

దువ్వూరు, నవంబర్ 27, ప్రభాతవార్త:



స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సచివాలయం-1లో బుధవారం ఆయుష్మాన్ భవ ఆరోగ్య సేవలను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ టాస్క్‌ఫోర్స్ బృందం తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా గర్భిణీ స్త్రీలు మరియు కౌమర బాలికలకు రక్త పరీక్షలకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ శశిభూషన్, గణాంక అధికారి రమేష్ రెడ్డిలు మాట్లాడుతూ గ్రామం, పట్టణం నందు గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు రక్తహీనత లేకుండా చూడవలసిన బాధ్యత ఆరోగ్య, ఆశా కార్యకర్తలపై ఉందన్నారు. మాతృ మరణాలు, శిశు మరణాలు లేకుండా ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు సురేష్ బాబు, హేమలత, వికసిత, రోహిణి, రోషిణి, రాజగోపాల్, విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఘర్షణ ముగ్గురికి గాయాలు

దువ్వూరు, నవంబర్ 27, ప్రభాతవార్త:

మండల పరిధిలోని బుక్కాయి పల్లె గ్రామంలో ఓబయ్య మరియు వెంకట లక్షుమయ్య కుటుంబాలకు గతంలో జరిగిన సంఘటనలను గుర్తు చేసుకొని మంగళవారం ఘర్షణ పడ్డారు. ఈ ఘర్షణలో వెంకటలక్షుమయ్య, చిన్న ఎల్లయ్య, అంకయ్యలకు గాయాలు కాగా వీరికి చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరు ఆసుపత్రికి తరలించారు. ఓబయ్యతో పాటు మరో నలుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ రామమూర్తి తెలిపారు.

## టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

సిద్దవటం, నవంబరు 27, ప్రభాతవార్త:



టీడీపీ రాజకీయాల కోసమే కాకుండా కార్యకర్తల సంక్షేమం కోసం పనిచేస్తోందని అందులో భాగంగానే దేశంలో ఎక్కడా ఏ రాజకీయ పార్టీ తీసుకోలేని నిర్ణయంతో కష్టపడిన కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవడం కోసం రూ.వందతో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టిందని ఏపీ పంచాయతీరాజ్ చాంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకట సుబ్బయ్య అన్నారు. మండలంలోని బొగ్గిడివారిపల్లె పంచాయతీ నిర్మలగిరి కాలనీలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమమే సీఎం నారా చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అధికార ప్రతినిధి కడితం రామ్మోహన్ నాయుడు, టీడీపీ నేత కాడే చెంచయ్య నాయుడు, టీడీపీ యువనేత బాలకృష్ణ, కంభగిరి నరసయ్య, కంభగిరి పెంచలయ్య, హుసేన్, చిన్న గంగిరెడ్డి, కత్తి వెంకటసుబ్బరాయుడు, సుబ్బరాయుడు, కుంభగిరి కిట్టయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాల నిర్మూళనపై ఎస్ఐ అవగాహన

రామసముద్రం, నవంబర్ 27 ప్రభాతవార్త :

మండలంలోని జూనియర్ కళాశాలలో బుధవారం ఎస్ఐ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు బాల్యవివాహాల నిర్మూళనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాలు చట్టరిత్యా నేరమని, చిన్నవయసుల వివాహాలు చేయడం వల్ల కలిగే అనార్ధాలు ఎక్కువగా జరుగుతాయని తెలిపారు. విద్యార్థులచయే ప్రతిజ్ఞ చేయించారు.

## సీజినల్ జ్వరాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండండి

వాల్మీకిపురం, నవంబరు 27 ప్రభాతవార్తః



వర్షాకాలంలో సీజినల్ జ్వరాలు వ్యాపించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, జ్వరాల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ముండల వైద్యాధికారిణి శ్రీవిద్య అన్నారు. బుధవారం మండలంలోని చింతపర్తి పంచాయతీ ఎన్టీఆర్ కాలనీలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా స్థానికులకు వైద్యపరీక్షలు నిర్వహించి జ్వర పీడితలను గుర్తించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామస్తుల సమావేశంలో నిర్వహించి సీజినల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. సీజినల్ జ్వరాలు వస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలు నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది ఇందిర, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ పాలనలో సంక్షేమం, అభివద్ధి

వాల్మీకిపురం, నవంబరు 27 ప్రభాతవార్తః



కూటమి ప్రభుత్వ పాలనలో సంక్షేమం, అభివద్ధితోనే ముందుకెళ్తామని నియోజకవర్గ తెదేపా నాయకులు మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ కంభం నిరంజన్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక మార్కెట్ కమిటీ సమావేశ భవనంలో మండల పార్టీ అధ్యక్షులు మల్లికార్జునరెడ్డితో కలిసి తెదేపా కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ తెదేపా నాయకులు, కార్యకర్తలకు తాము అండగా ఉంటామన్నారు. అనంతరం మండలంలోని వార్డుల ప్రకారం తెదేపా కార్యకర్తలు, నాయకులతో ఆయన చర్చించారు. ఈకార్యక్రమంలో పీలేరు మైనారిటీ నాయకులు సయ్యద్‌బాషా, తెదేపా నాయకులు గాంధీపేట రమణ, మాజీ సర్పంచి రాజేంద్రాచారి, కోసూరి చంద్రమౌళి, మురళి, యూసఫ్, సైదు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలు పరిష్కరించండి

పీలేరు, నవంబరు 27 ప్రభాతవార్తః



భారత ప్రభుత్వం ప్రారంభించిన ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ(ఏపీఏఏఆర్) విద్యార్థుల విద్యా డేటాను డిజిటల్ కేంద్రీకరించడానికి కీలకమైనదని అయితే ఆపార్ ఐడీ కోసం దరఖాస్తు చేసే విద్యార్థులు తమ ఆధార్ కార్డులను అప్‌డేట్ చేయడంలో అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని వాటిని పరిష్కరించాలని పీలేరు ఎంఈఓ, ఎంపీడీఓగారికి ఎన్ఎస్‌యుఐ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అమతతేజ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆధార్ సెంటర్లకు వెళ్తే వారు ఇతర సెంటర్లకు వెళ్లమని సూచిస్తున్నారు. ఎందుకంటే రిజెక్ట్ అయిన అప్లికేషన్‌పై అధిక అపరాధ రుసుము విధించబడుతోందని అప్‌డేట్ చేయడానికి భయపడుతున్నారన్నారు. సచివాలయాలు, లేదా పాఠశాలల వద్ద ఆధార్ అప్‌డేట్ సెంటర్లు కల్పించాలని విన్నవించారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయిసంపత్‌కుమార్, సీఆర్పీ మురళి పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని సద్వినియోగం చేసుకోండి

పీలేరు,నవంబరు 27 ప్రభాతవార్తః



పీలేరు ప్రజలు తెదేపా సభ్యత్వాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి తెదేపా శ్రేణులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పట్టణంలోని తెదేపా కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు అనుబంధ సంఘాల అభిమానులతో బుధవారం ఎమ్మెల్యే సమావేశమైయ్యారు. ఈసందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 43 సంవత్సరాల్లో ఎన్నడూ లేనివిధంగా అతి తక్కువ సమయంలో 50 లక్షలకు పైగా సభ్యత్వాలు చేసుకోవడం కూటమి ప్రభుత్వం వచ్చి ఐదు నెలల్లో సాధించిన విజయాలు పెన్షన్ల పెంపు,దీపం పథకంలో ఉచిత సిలిండర్లు పంపిణీ, అర్హులకు అందించే మరెన్ని పథకాల గురించి ఆయన కార్యకర్తలకు సూచించారు. ఈకార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవుని మన్యం భూములను కాపాడండి

కేవి.పల్లె, నవంబరు 27 ప్రభాతవార్తః

మండలంలో ఉన్న ప్రభుత్వ దేవుని మన్యం భూములను ఆక్రమ దారుల నుంచి కాపాడాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి టీఎల్ వెంకటేష్ అన్నారు. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి గారిని బుధవారం కేవి.పల్లె ఎంపీడీఓ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా టీఎల్ వెంకటేష్ మాట్లాడుతూ మఠంపల్లె గ్రామ పంచాయతీలో దేవుని మాన్యం భూమి ఆక్రమణదారులు ఆక్రమించుకుని చదునుచేసి అమ్మేసిన పరిస్థితి ఉందన్నారు. కేవి.పల్లె గ్రామంలో ప్రభుత్వ భూమిని యధేచ్ఛగా అక్రమదారులు ఆక్రమించుకుని కంచె ఏర్పాటు చేసుకుని చెట్లు నాటారన్నారు. సర్వే నెంబర్లతోసహా కలెక్టర్‌గారికి వినతిపత్రం అందజేశారు. స్పందించిన కలెక్టర్ వెంటనే ఈసర్వే నెంబర్లను పరిశీలించి నివేదిక తనకు అందజేయాలని తహాశీల్దారును ఆదేశించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దుబ్బ శ్రీకాంత్‌బాబు,రమేష్‌బాబు, వినోద్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాల్య వివాహ్ ముక్త భారత్ దినోత్సవం

కేవి.పల్లె, నవంబరు 27 ప్రభాతవార్తః

స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బాల్యవివాహ్ ముక్త్ భారత్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్య అతిదిగా పాల్గొని బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని జిల్లాలో లాంఛనంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారం, నేరం, బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం, అభివద్ధికి బాల్య వివాహాలు ఆటంకం కలిగిస్తాయి. ఈకార్యక్రమంలో రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, డ్వామా, హౌసింగ్, డీఆర్‌డీఏ పీడీలు వెంకటరత్నం, శివయ్య, సత్యనారాయణ, తహాశీల్దారు, ఎంపీడీఓ మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఆడపిల్లల పురోగవద్ధికి అవరోధాలు బాల్యవివాహాలు

పీలేరు,నవంబరు 27 ప్రభాతవార్తః



ఆంధ్రప్రదేశ్‌ను బాల్య వివాహ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడం మనందరి బాధ్యతని డాక్టర్ చంద్రశేఖర్‌నాయక్ తెలిపారు, బాల్యవివాహ్ ముక్త్ భారత్ దినోత్సవం సందర్బంగా బుధవారం పీలేరులోని ఆంధ్రప్రదేశ్ గిరిజన బాలికల గురుకుల పాఠశాల బాలికలకు బాల్య వివాహాలు అనార్థాలు అనే అంశంపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాల వల్ల వ్యక్తులు, కుటుంబం, సమాజానికి కలిగేనష్టాలు ఆడబిడ్డ తెలుసుకుని బాల్య వివాహ నిషేదచట్టాన్ని సమర్థవంతంగా అమలు చేద్దామని బాలికలచే ప్రతిజ్ఞ చేయించారు. తరువాత బాల్య వివాహాలు వద్దు చదువే మాకు ముందు అని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో హెచ్ఈ కొండయ్య, భార్గవి ఆశ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు ఒక సామాజిక దురాచారం, నేరం

కలికిరి, నవంబరు 27, ప్రభాతవార్త:



బాల్య వివాహాలు ఒక సామాజిక దురాచారం, నేరమని మర్రికుంటపల్లె పంచాయతీ సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ అన్నారు. బుధవారం బాల్య వివాహ్ ముక్త భారత్ దినోత్సవం సందర్భంగా మర్రికుంటపల్లె పంచాయతీ యూపీ ఉన్నత పాఠశాలలో బాల్య వివాహాల నివారణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ మాట్లాడుతూ బాలికల రక్షణ, విద్య, ఆరోగ్యం మరియు అభివృద్ధికి బాల్య వివాహాలు ఆటకం కలిగిస్తాయని సర్పంచ్ పేర్కొన్నారు. అనంతరం బాల్య వివాహ రహిత ఏపీ సహకారానికి కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజారెడ్డి, ఉపాధ్యాయుడు వెంకట రమణారెడ్డి, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సత్తాజ్, అంగన్‌వాడీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శిల్పారామంలో కార్తీక వనభోజనాలు

పులివెందుల, నవంబరు 27, ప్రభాతవార్త ః

పులివెందులలోని శిల్పారామంలో కార్తీక వనభోజనాలు ఘనంగా నిర్వహించారు. శిల్పారామం, ఉలిమెళ్ల లేక్‌లలో పనిచేస్తున్న సిబ్బంది అందరు కలిసి బుధవారం ఉసిరిచెట్టు కింద వనభోజనాలు చేశారు. సిబ్బంది మ్యూజికల్ ఛైర్, స్పూన్‌తో లెమన్, తాడు లాగే పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలిచిన విజేతలకు శిల్పారామం పరిపాలనాధికారి సుధాకర్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ వెంకట సుబ్బయ్య, ఫీల్డ్ సూపర్‌వైజర్లు ఇస్మాయిల్, సుబ్బరావు, వరప్రసాద్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## బీటెక్ రవి కృషి ఫలితంగా రూ.10లక్షలు విడుదల

వేంపల్లె, నవంబరు 27, ప్రభాతవార్త ః



పులివెందుల నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి (బీటెక్ రవి) కృషి ఫలితంగా రూ.10లక్షలు నిధులు విడుదలైనట్లు వేంపల్లె మండల టీడీపీ కన్వీనరు రామమునిరెడ్డి తెలిపారు. వేంపల్లె జడ్పీ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులు తాగునీటి కోసం అవస్థలు పడుతున్నారని, ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ పని చేయడం లేదని బీటెక్ రవి దృష్టికి ఉపాధ్యాయులు, పాత్రికేయులు తీసుకువెళ్లారు. దీంతో ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి అవసరమైన నిధులను విడుదల చేసేందుకు కృషి చేశారు. నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీటెక్ రవి అహర్నిశలు కృషిచేస్తున్నట్లు కన్వీనరు రామమునిరెడ్డి వెల్లడించారు.

## దివ్యాంగులకు సేవ చేయడం అందరి బాధ్యత

వేంపల్లె, నవంబరు 27, ప్రభాతవార్త ః



దివ్యాంగులకు సేవ చేయడం అందరి బాధ్యత అని ఉషాకిరణ్ హైస్కూల్ కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి అన్నారు. తన పుట్టినరోజును పురస్కరించుకుని వేంపల్లె భవిత కేంద్రంలో దివ్యాంగ చిన్నారుల ఉపయోగార్థం స్మార్ట్ టీవీని ఆయన బహూకరించారు. ప్రతి ఒక్కరు లక్ష్యాలను నిర్దేశించుకుని శ్రమించి జీవితంలో ఉన్నత స్థానాన్ని సాధించాలని, సమాజానికి చేతనైంత సహాయం చేయాలని విద్యార్థులకు సూచించారు. దివ్యాంగ చిన్నారులకు విశేష సేవలందిస్తున్న భవిత కేంద్రం ఐఈఆర్టీ యశోద, సుజాత, ఆయాలను ఆయన అభినందించారు.

## లింగ వివక్షతను విడనాడాలి

వేంపల్లె, నవంబరు 27, ప్రభాతవార్త ః

ప్రతిఒక్కరు లింగ వివక్షతను విడనాడాలని సీసీలు రామలింగయ్య, అనీల్‌కుమార్‌లు అన్నారు. లింగ వివక్షతకు వ్యతిరేకంగా జాతీయస్థాయి ప్రచారంలో భాగంగా బుధవారం వేంపల్లెలో ర్యాలీ చేశారు. ఆడపిల్ల అయినా, మగ పిల్లవాడైనా సమానమే అని, లింగ వివక్షతను ప్రోత్సహించబోమని ప్రతిజ్ఞ చేయడంతో పాటు సదస్సులు నిర్వహించారు.

## సైబర్ బుల్లింగ్‌పై అవగాహన

పులివెందుల రూరల్, నవంబరు 27, ప్రభాతవార్త ః



పులివెందులలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం ప్రిన్సిపల్ డాక్టర్ బి.శ్రీనివాసులు అధ్యక్షతన సైబర్ బుల్లింగ్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ అవగాహన సదస్సులో నేర్చుకున్న అంశాలను పలువురికి తెలియజేయాలన్నారు. సమాజంలో జరిగే సైబర్ నేరాలు, సైబర్ బుల్లింగ్, సోషియల్ మీడియా పట్ల కంప్యూటర్ అధ్యాపకుడు కె.రామగంగిరెడ్డి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎల్.సుధీర, పీఆర్వో డాక్టర్ బాలనారాయణ, కంప్యూటర్ అధ్యాపకులు మహేంద్రరెడ్డి, గౌతమి, సుజనకుమారి పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు సాగుభూమి ఇప్పించాలి

పులివెందుల రూరల్, నవంబరు 27, ప్రభాతవార్త ః



అర్హులైన పేదలకు ప్రభుత్వం సాగుభూమితో పాటు ఇళ్ల స్థలాలు ఇప్పించాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు కె.బ్రహ్మయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్‌నాయక్, పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకటరాముడు పిలుపునిచ్చారు. బుధవారం పులివెందులలో వారు విలేకర్లతో మాట్లాడారు. అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేదలకు రెండు ఎకరాల సాగుభూమి, మూడు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ డిసెంబరు 2న పులివెందులలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నామని, ప్రతి ఒక్కరు జయప్రదంచేయాలని వారు కోరారు.

## సుగవాసితో పుత్తా రామచంద్రయ్య భేటీ

సిద్దవటం, నవంబరు 27, ప్రభాతవార్త:

సభ్యత్వ నమోదులో రాజంపేట నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలోకి తెచ్చుటకై తీవ్రంగా కృషి చేసిన రాజంపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి సుగవాసి సుబ్రమణ్యంకు అన్నమయ్య జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు పుత్తా రామచంద్రయ్య శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి సభ్యత్వ నమోదు దోహదపడుతుందని టీడీపీ కార్యకర్తల సమిష్టి కృషితోనే రాష్ట్రంలో రాజంపేట నియోజకవర్గం మొదటి స్థానంలో నిలిచిందని సుగవాసి అభిప్రాయం వ్యక్తం చేశారు.

## విలువ ఆధారిత ఉత్పత్తుల ఆధారితపై శిక్షణ కార్యక్రమం

కలికిరి, నవంబరు 27, ప్రభాతవార్త:



మండల కేంద్రంలో ఉన్న కృషి విజ్ఞాన కేంద్రంలో బుధవారం విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై గ్రామీణ మహిళలకు కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డా.మంజుల ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ మాట్లాడుతూ గ్రామీణ మహిళలు స్వయం ఉపాధి పొందుటకు విలువ ఆధారిత ఉత్పత్తి తయారీ శిక్షణ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అన్నమయ్య జిల్లాలో అధికంగా రైతులు పండించే పంటలైన మామిడి, టమోట, వేరుశనగ, బొప్పాయి, పంటల ద్వారా వివిధ రకాల ఉత్పత్తి తయారు చేయడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలకు 5 రోజులు విలువ ఆధారిత ఉత్పత్తులపై శిక్షణ కార్యక్రమం జరుగుతుందని ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని డా.మంజుల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, సిబ్బంది, మహిళా రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పనులు వేగవంతం చేయాలి

కలికిరి, నవంబరు 27, ప్రభాతవార్త:

ఉపాధి హామీ పథకం పనులను ఉపాధి హామీ సిబ్బంది వేగవంతం చేయాలని ఎంపీడీవో భానుమూర్తిరావు అధికారులను ఆదేశించారు. ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఉపాధి హామీ పనులపై సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 14 గ్రామ పంచాయతీల్లో జరుగుతున్న ఉపాధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఉపాధి పనులు కల్పించడంలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సుజాత, టెక్నికల్ అసిస్టెంట్లు మనోహర్, రెడ్డిబాషా, బొజ్జమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## పొలతల ఆలయం హుండీ లెక్కింపు

పెండ్లిమర్రి, నవంబరు 27, ప్రభాతవార్త:

శ్రీ మల్లేశ్వరస్వామి దేవస్థానం పొలతలలో అనుబంధ దేవస్థానాలు శ్రీ అక్క దేవతల దేవస్థానం, బండెన్న, మరియు అన్నదాన సత్రాలలో బుధవారం హుండీ లెక్కింపు శ్రీమతి రమణమ్మ సూపరింటెండెంట్ దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి పర్యవేక్షణలో జరిగింది. మొత్తంగా రూ.31,84,872 ఆదాయం వచ్చినట్లు అలాగే బంగారం 35 గ్రాములు, వెండి 4 కేజీలు కానుకల రూపంలో వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎం.కృష్ణ నాయక్, టీడీపీ నాయకులు శిరిగిరెడ్డి రాజారెడ్డిలు తెలిపారు.

## అన్నమయ్య జయంతి ఘనంగా నిర్వహిస్తాం

**రాజంపేట అర్బన్ ,నవంబర్ 27 ప్రభాతవార్త**

అన్నమయ్య జయంతి ఘనంగా నిర్వహిస్తామని టిటిడి చైర్మన్ బి.ఆర్.నాయుడు హామీ ఇచ్చినట్లు బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతురమేష్ నాయుడు తెలిపారు. టిటిడి చైర్మన్‌గా ఎన్నిక అయ్యిన సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతురమేష్ నాయుడు భృందం మర్యాదపూర్వకంగా బిఆర్ నాయుడు ను కలిసింది.ఈ సందర్భంగా తాళ్లపాకను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని వివరించారు. ఆలయ అభివృద్ధికి దృష్టి సారించాలని, సమస్యలను తెలుసుకోవడానికి, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడానికి అవగాహన కోసం స్థానిక ప్రజలతో చర్చించడానికి తాళ్లపాక పర్యటించాలని కోరారు. అందుకు టీటీడీ చైర్మన్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కిరిడీ చైర్మన్ ను కలిసిన వారిలో గొల్లపాటి మహేంద్ర, దగ్గుపాటి నరసింహులు తదితరులు వున్నారు.

## దళిత వర్గాల సమస్యలను పరిష్కరించడమే ధ్యేయం

**కడప కార్పొరేషన్, నవంబర్ 27 ప్రభాతవార్త:**



దళిత వర్గాల సమస్యలను పరిష్కరించడంలో రామాజీ ఇమ్మానియేల్ వర్గం నిరంతరం కృషి చేస్తూ దళిత హక్కుల సాధనకు కృషి చేయడం జరుగుతోందని రాష్ట్ర మాలమహానాడు రామాజీ ఇమ్మానియేల్ వర్గం రాష్ట్ర అధ్యక్షుడు తాళ్లపాక వినోద్‌కుమార్ తెలిపారు. బుధవారం కడపలో రాయలసీమ మహిళా అధ్యక్షురాలిగా బండి నీతు నియామకం చేసిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర మాలమహానాడు రామాజీ ఇమ్మానియేల్ దళితుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకల్లి పరిష్కరిస్తున్నారని చెప్పారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో మరింత చురుగ్గా పనిచేసేందుకు నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు, హక్కుల సాధనకు సహకారం అందించాలని అధికారులను కోరారు. అనంతరం బండి నీతు తన నియామకం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు రామాజీ ఇమ్మానియేల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గున్నం పార్టీ వెంకటరమణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినయ్ సాగర్,రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఉల్లి కిరణ్, రాయలసీమ అధ్యక్షులు మేకల ఓబులేసు, రాయలసీమ సోషల్ మీడియా అధ్యక్షులు సీకే. కుమార్ పాల్గొన్నారు.

## సమగ్ర నివేదికతో రండి: ఎంపీడీవో భాస్కర్ బాబు

**అట్లూరు, నవంబర్ 27, ప్రభాత వార్త :**

మండల పరిషత్ సభా భవనంలో శనివారం నిర్వహించే మండల సర్వసభ్య సమావేశానికి అధికారులందరూ సమగ్ర నివేదికతో రావాలని మండల అభివృద్ధి అధికారి భాస్కర బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ ,జడ్పిటిసి ఆధ్వర్యంలో నిర్వహిస్తామని సర్వసభ్య సమావేశంలో అన్ని రంగాలపై చర్చ ఉంటుందని సమావేశాన్ని ప్రతి ఒక్కరు సమయపాలన పాటించి ఉదయం 10.30 గంటలకు తప్పకుండా రావాలన్నారు. ప్రాధాన్యతగల సమావేశానికి ప్రజా ప్రతినిధులైన సర్పంచులు, ఎంపీటీసీలు,మండల స్థాయి అధికారులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

## టిడిపి నాయకుని పాడి మోసిన ఎమ్మెల్యే

**మదనపల్లె, నవంబర్ 27 ప్రభాతవార్త :**



పాడి మోస్తున్న ఎమ్మెల్యే

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కురవంక ఉప సర్పంచ్ మోహన్ పార్థీవదేహం పాడిని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా మోసారు. మోహన్ అనారోగ్యంతో బెంగుళూరులో చికిత్సలు పొందుతూ మంగళవారం మృతి చెందాడు. బుధవారం ఆయన పార్థీవదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. ఎమ్మెల్యే పాడిమోసి నివాళులర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 25ఏళ్ళుగా రాజకీయ జీవితంలో పార్టీలకు అతీతంగా తనతో పాటు పనిచేసిన మోహన్ మృతి తనకు ఎంతో దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ఆయన లేని లోటు పార్టీకి, తనకు తీరని విషాదాన్ని మిగిల్చిందన్నారు. అంత్యక్రియల కార్యక్రమంలో టౌన్‌బ్యాంకు చైర్మెన్ విద్యాసాగర్, జేసిబి వేణు, రెడ్డిప్రసాద్, రామాంజనేయులు, కౌన్సిలర్ గాంధీ, మధుసూదన్‌రెడ్డి, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచమ వేదం..మహా భారతం

**రాజంపేట అర్బన్, నవంబర్ 27, ప్రభాతవార్త:**

నాలుగు వేదాల తరువాత పంచమ వేదంగా భారతీయ ఇతిహాసమైన మహాభారతం ప్రసిద్ధి చెందిందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణ పేర్కొన్నారు. మండలంలోని ఊటుకూరు నడిమి వీధి రామాలయంలో జరుగుతున్న ధార్మిక కార్యక్రమాలలో భాగంగా బుధవారం ఆయన మహాభారత విశిష్టతపైన మాట్లాడుతూ ధర్మం ఎచ్చట ఉంటుందో అచ్చట శ్రీ కృష్ణ పరమాత్ముడు ఉంటాడని అన్నారు. కృష్ణ పరమాత్ముడు ఎచ్చట ఉంటాడో అక్కడ విజయం ఉంటుందని అందుకే మహాభారతం జయ కావ్యంగా కూడ పేరొందని ఆయన వివరించారు. మహా భారతంలోని ప్రధాన కథ పాండవులు కౌరవులకు సంబంధించినదే అయినా ఇందులోని సంఘటనలు, పాత్రలు, ధర్మసూక్ష్యాలు, భారత కథను విశ్వవ్యాప్తం చేశారని ఆయన చెప్పారు. ధార్మికోపన్యాసం చేశారు. హిందూ ధర్మ ప్రచార పరిషత్ జిల్లా ప్రోగ్రాం అసిస్టెంట్ గోపి బాబు పర్యవేక్షణలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో యూపీ రాయుడు, తంబా సుబ్రమణ్యం, వేల్పుల వెంకటసుబ్బయ్య తదితరుల భజన బృందం చేసిన భజనలు భక్తులను విశేశంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు అయ్యపురాజు చంద్రశేఖర్, హరిరాజు, పెమ్మా సుబ్బారెడ్డి, భాస్కర్ రెడ్డి, సిద్ధవటం రామ్మోహన్, తోటా కనకయ్య, పెమ్మా మధు, గాదెల శేఖర్, జయమ్మ, కనకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బిక్షగాళ్లకు హెల్పింగ్ హ్యాండ్స్ ఆపన్న హస్తం

**రాజంపేట అర్బన్, నవంబర్ 27, ప్రభాతవార్త:**



అసలే చలికాలం, దీనికి తోడు రైల్వే స్టేషన్లో, ఆర్టీసి బస్టాండు, ఫుట్ పాత్‌లపై నిద్రించే బిక్షగాళ్ల పరిస్థితి ఎలా ఉంటుందో అందుకే వారి కోసం హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ గత 13సంవత్సరాలుగా చలికాలం వస్తే చాలు దుప్పట్లను పంపిణీ చేయడం ఆనవాయితీగా వస్తోంది. 2011 నుండి ప్రతి సంవత్సరం నవంబర్ మాసంలో చలికి వణుకుతున్న రాజంపేట రైల్వే స్టేషన్, ఆర్టీసి బస్టాండు, పాత బస్టాండ్ రోడ్ల ప్రక్కన నిద్రిస్తున్న వారికి దుప్పట్లు పంపిణీ చేసే కార్యక్రమం కొనసాగిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకుడు, విశ్రాంత తాసిల్దార్ పలుకూరి వెంకట రమణ తెలిపారు. అందులో భాగంగా మంగళ, బుధవారం రాత్రివేళ దుప్పట్లు పంపిణీ చేసే కార్యక్రమాన్ని సంస్థ సభ్యులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకుడు పలుకూరి వెంకట రమణతో పాటు ఎన్.చిన్నయ్య, ఎన్.మణి, ఎస్.వెంకటేశ్వర్లు, ఎస్.సుబ్బారావు, కట్టా కృష్ణయ్య, పి.భాస్కర్, కె.నరేంద్ర, చంద్ర, సి.రంగ లోకేష్ పాల్గొన్నారు.

## అన్నమయ్య జయంతి ఘనంగా నిర్వహిస్తాం

### టిటిడి చైర్మెన్ బి.ఆర్ నాయుడు హామీ

**రాజంపేట అర్బన్, నవంబర్ 27, ప్రభాతవార్త:**



అన్నమయ్య జయంతి ఘనంగా నిర్వహిస్తామని టిటిడి చైర్మెన్ బి.ఆర్ నాయుడు హామీ ఇచ్చినట్లు బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు తెలిపారు. టిటిడి చైర్మెన్‌గా ఎన్నిక అయిన సంధర్భంగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు బృందం మర్యాదపూర్వకంగా బిఆర్ నాయుడును కలిసింది. ఈ సందర్భంగా తాళ్లపాకను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని వివరించారు. ఆలయ అభివృద్ధికి దృష్టి సారించాలని, సమస్యలను తెలుసుకోవడానికి, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడానికి అవగాహణ కోసం స్థానిక ప్రజలతో చర్చించడానికి తాళ్లపాక పర్యటించాలని కోరారు. అందుకు టీటీడీ చైర్మెన్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. టిటిడి చైర్మెన్‌ను కలిసిన వారిలో గొల్లపాటి మహేంద్ర, దగ్గుపాటి నరసింహులు తదితరులు ఉన్నారు.

## ఆర్ అండ్ బీ స్థలంలో దర్జాగా దుకాణాల కొనసాగింపు

### - నెల రోజుల నుండి ఖాళీ చేయించలేక అపసోపాలు

**గాలివీడు, నవంబర్ 27(ప్రభాతవార్త):**



ఆక్రమణకు కాదేదీ అనర్హం అంటూ ఏకంగా నాలుగు రోడ్ల కూడలినే ఆక్రమించేశారు ఆక్రమణదారులు. గత నెల రోజులుగా ఆక్రమణ స్థలాన్ని స్వాధీనం చేసుకోలేక ఆర్ అండ్ బీ, రెవెన్యూ, పోలీసు యంత్రాంగం అపసోపాలు పడుతుండటం గమనార్హం. స్థానికుల ఫిర్యాదుతో కదిలిన యంత్రాంగం కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుగా ఆక్రమణదారులకు నోటీసులు, హెచ్చరికలతో మమ అనిపించారు. దీంతో రేకుల షెడ్ల కాస్త దుకాణాలుగా మారిపోవడంతో ప్రజలు తీవ్ర స్థాయిలో అధికారుల తీరుపై మండిపడుతున్నారు. గాలివీడు నాలుగు రోడ్ల కూడలిలో సర్వే నంబర్ 2266లో ఉన్న 1.80 సెంట్ల ఆర్ అండ్ బీ స్థలం ఉంది. అందులో కొంత రహదారి విస్తరణ కోసం అక్కడున్న బస్ షెల్టర్‌ను సైతం కూల్చివేసి చదును చేశారు. అయితే అది కాస్త ఆక్రమణదారుల చెరలో చిక్కుకుని దర్జాగా రేకుల షెడ్లతో దుకాణాలు ఏర్పాటు చేయడం స్థానికులను విస్మయానికి గురిచేస్తోంది. జిల్లా అధికారులు ఒత్తిడి తెచ్చినా స్థానిక యంత్రాంగం హెచ్చరికలు జారీ చేసినా ఆక్రమణదారులు మాత్రం వెనక్కు తగ్గడం లేదు. ఇప్పటికైనా కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమి ఆక్రమణలకు గురికాకుండా అడ్డుకట్ట పడేలా కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**చర్యలు తీసుకుంటాం - భాగ్యలత, తహసీల్దార్, గాలివీడు:**

ఆర్ అండ్ బీ స్థలంలో ఉన్న రేకుల షెడ్లు వెంటనే తొలగిస్తాము. ఆక్రమించిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు. ఇప్పటికే ఆక్రమణదారులకు పలుమార్లు తాఖీదులు ఇచ్చాము. ఇక చట్టపరంగా తీసుకోవాల్సిన చర్యలు తీసుకుంటాం.

**ఆర్ అండర్ బీ స్థలం స్వాధీనం చేసుకుంటాం**

**- వెంకటసుబ్బయ్య, ఆర్ అండ్ బీ డీఈ:**

రహదారి విస్తరణలో ఉన్న ఆర్ అండ్ బీ స్థలం ఆక్రమణదారుల నుండి స్వాధీనం చేసుకుంటాం. రెవెన్యూ అధికారులు, పోలీసుల సహకారంతో ఆ స్థలాన్ని ఖాళీ చేయిస్తాము. ఇప్పటికే వారిని పలుమార్లు హెచ్చరించాము.

## నేడే సుండుపల్లి గ్రామ దేవస్థాన భూములు వేలం

**సుండుపల్లి, నవంబర్27,ప్రభాతవార్త:**

సుండుపల్లి గ్రామంలోని దేవస్థానం భూములు 28112024న ఉదయం 11గం లకు శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం రాయచోటి నందు డిపార్ట్మెంట్ అధికారులు పర్యవేక్షణ లో 2024 నుండి 2027 సంవత్సరం వరకు అనగా 3 సంవత్సరాలు కాలపరిమితి భూములు వేలమునందు కౌలుకు ఇవ్వబడుననీ ఎండోమెంట్ అధికారులు తెలిపారు. వేలము నందు పాల్గొన దళచిన వారు 1000 రూపాయిలు ధరవత్తు చెల్లించి పాటలో పాల్గొనవలెననీ. కనుక ఆసక్తి ఉన్నవారు రాయచోటి వీరభద్రస్వామి దేవస్థానం వేలంపాటలో పాల్గొనవలసినదిగా సుండుపల్లి మండల ఎండోమెంట్ అధికారి తెలియజేసినారు.

## వైద్యం కోసం వచ్చిన వ్యక్తి మృతి

**మదనపల్లె క్రైమ్, నవంబర్ 27 ప్రభాతవార్త :**



మదనపల్లె జిల్లా ఆస్పత్రికి వైద్యం కోసం వచ్చిన ఓ వ్యక్తి, అస్పత్రి ఆవరణలోనే కుప్ప కూలి మృతి చెందిన విషాదకర సంఘటన బుధవారం వెలుగు చూసింది. రెండవ పట్టణ సీఐ రామచంద్ర తెలిపిన వివరాల మేరకు.. పంచాయతీ కోళ్లవారిపల్లెకు చెందిన నరసింహులు 70 వైద్యం కోసం మంగళవారం జిల్లా ఆసుపత్రికి వచ్చారు. క్యూ లైన్ లోనే ఒక్కసారిగా కుప్ప కూలి అందరూ చూస్తుండగానే ప్రాణాలు వదిలాడు. ఆస్పత్రి సిబ్బంది గమనించి మృతదేహాన్ని తీసుకెళ్లి దూరంగా పడుకోబెట్టి గుర్తుతెలియని వ్యక్తి ఆస్పత్రి ఆవరణలో చనిపోయాడని పోలీసులకు సమాచారం అందించారు. రెండవ పట్టణ పోలీసులు ఆసుపత్రికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. చనిపోయిన వ్యక్తికి సంబంధించి కుటుంబీకులు ఎవరూ రాకపోవడంతో మృతదేహాన్ని మార్చురిలో ఉంచారు.

## రోడ్డు ప్రమాదంలో యువకునికి గాయాలు

**మదనపల్లె క్రైమ్, నవంబర్ 27 ప్రభాతవార్త :**

కుక్క అడ్డు రావడంతో బైకులో నుంచి పడిన ఓ యువకుడు తీవ్రంగా గాయపడినట్లు టూ టౌన్ ఏఎస్ఐ రమణ తెలిపారు. స్థానిక నీరు గట్టుపల్లెకు చెందిన రాజబాబు(28) బైకులో ఆర్టీసీ బస్టాండుకు సొంతపనిపై వెళ్లాడు. అక్కడ పని ముగించుకుని తిరిగి ఇంటికి వెళుతుండగా, మార్గమధ్యంలోని రామారావు కాలనీ వద్ద కుక్కలు గుంపు అడ్డు రావడంతో బైకు అదుపుతప్పి పడి రాజబాబు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు గమనించి బాధితున్ని స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించి వైద్యం అందించగా, కోలు కుంటున్నాడు.

## జాతీయ స్థాయికి సుండుపల్లి విద్యార్థులు

**సుండుపల్లి, నవంబర్ 27, ప్రభాత వార్త:**



ఈ నెల 22 ,23,24 తేదీల లో చిత్తూరు జిల్లా ఆరగొండ లో జరిగిన అండర్ 14 సాఫ్ట్బాల్ లో రాష్ట్ర స్థాయి పోటీలలో మంచి ప్రదర్శన కనబరిచిన తొమ్మిదవ తరగతి చదువుతున్న యస్. అభి జాతీయ స్థాయికి ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయన్న మరియు పిడి రవీంద్ర రాజు తెలియ చేశారు. అలాగే 23,24,25 తేదీలలో అనంతపూర్ జిల్లా గుంతకల్ లో జరిగిన అండర్ 17 సాఫ్ట్బాల్ నుంచి జాతీయ స్థాయికి ప్లస్ 2 జూనియర్ కళాశాల నుంచి ఎంపీసీ విద్యార్థి కె. ఆంజనేయులు ఎంపిక అయినట్లు తెలియ చేశారు.సెలెక్ట్ అయిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు . జాతీయ స్థాయి పోటీలు జనవరిలో మధ్యప్రదేశ్‌లో జరుగుతాయి.

## బాల్య వివాహం ఆడపిల్లలకు శాపం

**చిట్వేలి, నవంబర్ 27,ప్రభాతవార్త:**



నిర్దేశించిన 18 సంవత్సరాలు నిండకుండా వివాహం చేయడం ఆడపిల్లలకు శాపమని చిట్వేలి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ నిర్మల జ్యోతి అన్నారు. బుధవారం స్థానిక ఉన్నత పాఠశాలలో బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలను, ఎదుర్కొనే సమస్యలను గూర్చి అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. తదుపరి నినాదాలు చేస్తూ మానవహారం చేపట్టారు. సిడిపిఓ మాట్లాడుతూ బాల్య వివాహాలతో రక్తహీనత, శారీరక ఎదుగుదల లేకపోవడం,పలు మానసిక రుగ్మతలు తలెత్తుతాయన్నారు. బలహీనత, అంగవైకల్యంతో కూడిన పిల్లలు పుట్టే అవకాశం ఉందన్నారు. బాల్య వివాహాలను ప్రోత్సహించిన వారు శిక్షార్హులని గుర్తు చేశారు. 1098 టోల్ ఫ్రీ ద్వారా రక్షణ పొందాలన్నారు.మనందరం బాధ్యతగా వ్యవహరించినప్పుడే ఇట్టి దురాచారాన్ని రూపుమాపడం సాధ్యమవుతుందని తెలిపారు. ఇట్టి వాటిపై అంగన్వాడి సిబ్బంది, సచివాలయ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని సిడిపిఓ నిర్మలా జ్యోతి సూచించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఏబీఎన్ ప్రసాద్,సహ ఉపాధ్యాయులు, సూపర్వైజర్ సురేఖ రాణి, అంగన్వాడి సిబ్బంది,పాఠశాల పిల్లలు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు

## నీటి తొట్టెలో పడి వద్దురాలు

**వాల్మీకిపురం, నవంబరు 27ప్రభాతవార్తః**

పట్టణంలోని కొత్త ఇందిరమ్మ కాలనీకి చెందిన ఫాతిమా(75) కు కుటుంబ సభ్యులు ఎవ్వరు లేకపోవడంతో ఒంటరిగా జీవిస్తోంది. ఫాతిమాకు వద్దాప్యం ఉండటంతో నడకతో పాటు చూపు కూడా సరిగ్గా లేదు. బుధవారం తెల్లవారుజామున ఇందిరమ్మ కాలనీ సమీపంలోని నీటి తొట్టెలో ప్రమాదవశాత్తు పడిపోయింది. విషయం తెలుసుకున్న బంధువులు సంఘటనా స్థలం చేరుకుని ఫాతిమాను బయటకు తీశారు. అప్పటికే వద్దురాలు మతిచెందింది.

## డిసెంబర్ 15లోగా భీమా చేసుకోవాలి

### వ్యవసాయశాఖ అసిస్టెంట్ అధికారి శివశంకర్



వ్యవసాయ పొలంలో సూచనలు ఇస్తున్న దృశ్యం

**మదనపల్లె, నవంబర్ 27 ప్రభాతవార్త :**

రైతులు డిసెంబర్ 15లోగా టమోటా సాగుకు పంటల భీమా చేసుకోవాలని వ్యవసాయశాఖ అసిస్టెంట్ అధికారి శివశంకర్ సూచించారు. రూరల్ మండలంలోని చీకలుబైలు పంచాయితీ పరిధిలోని తిప్పారెడ్డిగారిపల్లె నందు రైతు సేవా కేంద్రాల వద్ద బుధవారం పొలం పిలుస్తొంది కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్బంగా హెచ్ఓ ఈశ్వర్‌రెడ్డి బృందంతో కలసి పొలాలను పరిశీలించి రైతులకు సస్యరక్షణపై పలు సూచనలు ఇచ్చారు. రైతులు పంటల సాగుకు జీవన ఎరువులు తప్పక వాడాలని సూచించారు. వరి, కూరగాయల పైరును పరిశీలించి సస్యరక్షణ చర్యలు తెలియజేశారు. రబీకి సంబంధించి పంట భీమాను చేసుకోవాలన్నారు. స్వచ్చందగా రైతులు ఎకరాకు వంద రుపాయలు చెల్లించి సిఎస్‌సిలో నమోదు చేసుకోవాలని తెలిపారు. అదే విధంగా రబీ ఈ-పంట త్వరలోనే చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె ఏఓ నాగప్రసాద్, టెక్నికల్ ఏఓ రమేష్‌రాజు, విఏఏ తేజ, తదితరులు పాల్గొన్నారు.

## పెరుగుతున్న టమోటా ధరలు...ఆనందోత్సవాల్లో రైతులు

**మదనపల్లె, నవంబర్ 27 ప్రభాతవార్త :**



టమోటా ధరలు గత వారం రోజులుగా పెరుగుతుండడంతో రైతులు ఆనందోత్స వాల్లో ఉన్నారు. బుధవారం టమోటా మార్కెట్ యార్డులో 10కిలోల టమోటా బాక్స్ రూ. 520నుంచి 540ల వరకు ధరలు పలికాయి. గరిష్టంగా కేజి టమోటా రూ.54లు ధర పలికింది. మార్కెట్‌యార్డుకు 192మెట్రిక్ టన్నులు టమోటాలు వచ్చినట్లు సెక్రటరీ అభిలాష్ తెలిపారు. కార్తీకమాసం కావడంతో బయట ప్రాంతాల్లో టమోటాకు డిమాండ్ రావడం, దిగుబడి తక్కువుగా ఉండడం వల్లే ధరలు పెరుగుతున్నాయని వ్యాపారస్తులు చెబుతున్నారు. ఇటీవల పడ్డ తుఫాన్ వర్షంతో టమోటా పంటలు దెబ్బతినడం జరిగింది. ఇంకా ధరలు పెరుగుతాయని వ్యాపారస్తులు తెలిపారు. టమోటా సాగును మదనపల్లె డివిజన్‌లోని రైతులు జీవనాధార పంటగా సాగు చేస్తారు. టమోటా వ్యాపార లావాదేవీలకు రాష్ట్రంలోనే మదనపల్లె మార్కెట్‌యార్డు పేరుపొందింది. ఇక్కడ నుంచి టమోటాలు మహరాష్ట్ర, ఒడిస్సా, కేరళ, తమిళనాడు, కర్నాటక, తెలంగాణ, మద్యప్రదేశ్, బీహార్, రాష్ట్రాలతో పాటు ప్రధాన నగరాలకు టమోటాలు దిగుమతి చేస్తారు. వేలాదిమంది కూలీలు టమోటా వ్యాపార లావాదేవీలతో జీవనం పొందుతారు.

## రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలి

### సబ్‌కలెక్టరేట్ వద్ద సిపిఐ నిరసనలు

**మదనపల్లె, నవంబర్ 27 ప్రభాతవార్త :**



ఏఓకు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

మండల రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని బుధవారం సబ్‌కలెక్టరేట్ కార్యాలయం వద్ద సిపిఐ, బికెఎంయు నాయకులు నిరసనలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి క్రిష్ణప్ప, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి సాంబశివలు మాట్లాడుతూ మండల రెవెన్యూ అధికారి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. అధికారిణిపై విచారణ జరిపి భూ అక్రమాల విషయం అరికట్టాలన్నారు. అక్రమాలకు పాల్పడుతున్న రెవెన్యూ అధికారులు అంటూ నినాదాలు చేశారు. అవినీతికి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. అవినీతికి సహకరిస్తున్నటువంటి విఆర్ఓపై కూడా చట్టరిత్యాచర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం సబ్‌కలెక్టరేట్ ఏఓకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్, మురళి, హరి, సుశీల, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలను అరికట్టాలి : ఎంపిడిఓ

**కురబలకోట, నవంబర్ 27 ప్రభాతవార్త :**



మాట్లాడుతున్న ఎంపిడిఓ గంగయ్య

బాల్యవివాహాలను అరికట్టాలని కురబలకోట ఎంపిడిఓ గంగయ్య అన్నారు. బుధవారం ఎంపిడిఓ కార్యాలయంలో బాల్య వివాహ ముక్తాభారత్ లాంచింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే అంగన్‌వాడీ కార్యకర్తలు అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. బాల్య వివాహాల వల్ల భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. బాల్య వివాహాలు చేయడం వల్ల వారి జీవితం అందకారం అవుతుందన్నారు. బాల్యవివాహాలను ప్రోత్సహించిన కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అంగన్‌వాడి కార్యకర్తలచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ శ్వేత, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెలుగు ఆశ్రమంలోని వికలాంగులకు దుస్తులు పంపిణీ

**కురబలకోట, నవంబర్ 27 ప్రభాతవార్త :**



దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

మిట్స్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్, మిట్స్ పౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం మదనపల్లెలోని వెలుగు ఆశ్రమంలోని వృద్ధులకు, వికలాంగులకు ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. మిట్స్ కళాశాలకు చెందిన అధ్యాపకులు డాక్టర్ ఆరుణ్‌కుమార్, పూజారి రాజేష్, విద్యార్థులు సేకరించిన 281 జతల దుస్తులను వృద్దులకు, వికలాంగులకు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విభాగం విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

**గాలివీడు, నవంబర్ 27(ప్రభాతవార్త):**




బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని ఎస్ఐ రామకృష్ణ, మండల విద్యాశాఖాధికారి పిల్లి నాగరాజు పేర్కొన్నారు. బుధవారం పోలీస్‌స్టేషన్ నుంచి మండల కేంద్రంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు పూర్తి కాని వారంతా బాలలే అని తెలిపారు. ఆడపిల్లలకు కనీస వివాహ వయస్సు 18 సంవత్సరాలుగా ప్రభుత్వం నిర్ణయించిందని వివాహ వయస్సు రాక ముందే వివాహం జరిగినట్లయితే వారందరిపైన కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాల్యవివాహం సాంఘిక దురాచారమని మండలంలో ఎక్కడైనా బాల్యవివాహాలు చేసినట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. చదువుకునే వయసులో ఏమీ తెలియని తనలో వయసు రాకముందే ఆడపిల్లలకు వివాహాలు చేయడం వల్ల వారు మానసిక క్షోభను అనుభవించడంతో పాటు వారి అభివృద్ధి కుంటుపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీడ్స్ సంస్థ అధ్యక్షుడు శ్రీనివాసులు, భారతి తదితరులు పాల్గొన్నారు.

## కుక్కలుబాబోయ్...కుక్కలు

**పెద్దమండ్యం నవంబర్ 27 ప్రభాతవార్త**



మితి మీరిన కుక్కలు ప్రజలకు పట్టపగలే చుక్కలు చూపిస్తున్నాయి. వీటి గుంపును చూసి హడలెత్తి రాకపోకలు సాగిస్తున్నారు. యామారితే పట్టి పీకడం. మీదపడడం చిన్నపిల్లలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. చికెన్ సెంటర్లవద్ద కుప్పలు తెప్పలుగా ముక్కలకోసం పడికాపులు కాస్తూ పాదచారులకు వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. చికెన్ పెంటవారు వేస్టేజ్‌ను కట్టపై రోడ్డుకు సమీపంలో వేస్తుండంతో అక్కడ కుక్కలు ద్విచక్ర వాహనాదారులకు అడ్డురావడం వాహదారులు పడడం గాయాలు పాలై ఆసుపత్రులకు వెళ్ళడం జరుగుతుందన్నారు. దీంతో దుర్వాసనలు రావడం చుట్టు ప్రక్కలవారు రోగాల బారిన పడుతున్నారన్నారు. ఈ కుక్కల బారి నుండి కాపాడాలని దుర్గంధం వెదజల్లకుండా చికెన్ వేస్టేజ్‌ను దూరంగా వేయాలని కఠినంగా ఆదేశించాలని మండల అధికారులకు వేడుకుంటున్నారు.

## స్వర్ణగ్రామపంచాయితీల అభివృద్ధిపై అధికారుల ప్రతిజ్ఞా

**పెద్దమండ్యం నవంబర్ 27 ప్రభాతవార్త**



గ్రామపంచాయితీలలో హౌసింగ్, జియోటాగ్, అపార్ఐడి, ఎన్పీ సిఐ, సీడ్‌ప్రోగ్రామ్‌లపై మండస్థాయి అధికారులతో బుధవారం ఎంపిడివో సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యదర్శులు, ఇంజనీరింగ్ సహాయకులు, సంక్షేమ మరియు విద్యాసహాయకులు, ఏఎన్ఎంలు, మహిళా పోలీస్ హౌసింగ్ ఏఈ అక్రమ్, ఎంఈవో మనోహార్, ఎవో వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ నాగేంద్ర వరప్రసాద్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేయాలని అణగారిన కుటుంబాలకు చేయూతను అందించాలని, బాల్యవివాహాలు అరికట్టాలని, అందుకు ప్రతిఒక్కరూ సహకారం అందిస్తామని తెలుపుచూ ప్రతిజ్ఞ చేశారు.

## బిజెపి కార్యకర్తకు ఆర్థిక సహాయం

**ముద్దనూరు, నవంబర్ 26, ప్రభాతవార్త:**



ముద్దనూరు పట్టణంలోని బిజెపి కార్యకర్త మారుతి శివ గత కొద్ది కాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని ముద్దనూరు మండల బిజెపి నాయకుడు కటిక రెడ్డి మధుసూదన్ రెడ్డి బుధవారం నాడు తమ నివాసానికి వెళ్లి అతన్ని పరామర్శించి అధైర్య పడకు అన్ని విధాల ఆదుకుంటానని భరోసానిచ్చి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో కటికరెడ్డి గుణవంతరెడ్డి, బడుగు సురేష్, సాగర్‌బాబు, నాగిరెడ్డి, బిజెపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## హనుమనగుత్తి గ్రామంలో పొలం పిలుస్తుంది



**యర్రగుంట్ల నవంబర్ 27 ప్రభాతవార్త**

మండలంలోని హనుమనగుత్తి గ్రామం నందు బుధవారం జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు, కమలాపురం సహాయ వ్యవసాయ సంచాలకు ఏవీ నరసింహారెడ్డి పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు, శనగ పంటలను పరిశీలించి రైతులకు కంది శనగ పంటలలో ఆచరించవలసిన ఆధునిక పద్ధతుల గురించి తెలియజేయడం జరిగినది. ఈ రబీ సీజన్ నందు సాగు చేసిన పంటలకు రైతులు తప్పనిసరిగా పంట బీమా చేసుకోవాలని తెలిపారు. ఒకచోట మాత్రమే రైతులు పంటల బీమా చేసుకోవాలి. కమలాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవి నరసింహారెడ్డి మాట్లాడుతూ శనగ పంటలో వేరుకుళ్ళు తెగుళ్ళు నివారణకు హేక్సకోనోజోలు 2 మీ లి లీటర్ నీటికి, 19 1919 ఎరువును ఐదు గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ రెడ్డి గారు గ్రామ వ్యవసాయ సహాయకుడు పవన్, గ్రామ రైతులు పాల్గొనడం జరిగినది.

## సీఎం సహాయక నిధి కింద బాధితులకు చెక్కులు పంపిణీ



**మైదుకూరు, నవంబర్ 27, ప్రభాతవార్త:**

నియోజకవర్గంలోని బాధిత కుటుంబాలకు సీఎం సహాయక నిధి కింద 29,28,203 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మైదుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ బాధిత కుటుంబాలకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, బాధితులు పాల్గొన్నారు.

## గృహాల పన్ను వివరాలను ఆన్లైన్ చేయాలి

**ముద్దనూరు, నవంబర్ 27, ప్రభాతవార్త:**



ముద్దనూరు పట్టణంలోని మేజర్ పంచాయతీ కార్యాలయ ఆవరణంలో బుధవారం జమ్మలమడుగు డివిజనల్ పంచాయతీ అధికారి తిమ్మక్క మేజర్ పంచాయతీ పరిధిలోని గృహాల పన్ను వివరాలను పరిశీలించారు. ఇంటి పన్ను, నీటి పన్ను లు కార్యాలయాల చుట్టూ తిరిగి కట్టనవసరం లేకుండా అన్ని శాఖల మాదిరిగా ఆన్లైన్‌లో కట్టుకునే విధంగా ప్రజలకు చేరువచేసేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని, ఈ ప్రక్రియను తనిఖీ చేసేందుకు వచ్చానని ఆమె తెలిపారు. గృహాల పన్ను వివరాలను ఆన్లైన్లో పొందుపరచు విధానంపై సిబ్బం దికి తగు సూచనలు, సలహాలు చేశారు. ఏ సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకొని రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవోపీఆర్డి వీర భద్రుడు, కార్యదర్శి నరసింహులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**బహిరంగ ప్రకటన**

తిరుపతిలో గల యల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, తిరుపతి శాఖ, ఏరియా మేనేజరువారి సూచనల మేరకు ఇచ్చు బహిరంగ ప్రకటన ఏమనగా! అన్నమయ్య జిల్లా, మదనపల్లి మండలం మరియు పోస్టు, ఈశ్వరమ్మ కాలని, డో.నం.5-69/1, షేక్.హాఫీజుల్లా గారి భార్య అయిన షేక్.షిరీన్ తాజ్ అను వారికి దిగువ కనబరిచిన స్థిరాస్తిపై సదరు స్థిరాస్తికి దాకలు పడిన రిజిస్టరు విక్రయ పత్రము నం.2982/1981, తేది.18.05.1981, ప్రస్తుతము అందుబాటులోని కారణముగా మరియు ఇతర పత్రముల ఆధారంగా గృహ రుణ మంజూరు విషయమై పై వారలను సంప్రదించినారు. సదరు స్థిరాస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు అభ్యంతరాలు ఉన్నఎడల అట్టివారు ప్రకటన తేది నుండి 15 రోజులలోగా తమ ఆక్షేపణ, అభ్యంతరాలను తగు సాక్ష్యాధారాలతో నాకు గాని లేదా ఏరియా మేనేజరు వారికి గాని తెలియపరచగలరు. గడువులోగా ఎలాంటి ఆక్షేపణలు మరియు అభ్యంతరాలు రాని ఎడల వారికి ఏలాంటి ఆక్షేపణలు లేవని భావించి తదుపరి రుణ మంజూరి విషయం పరిశీలించ బడును. గడువు మీరిన పిమ్మట వచ్చు ఆక్షేపణ, అభ్యంతరాలు పరిశీలించబడవని గమనించగలరు.

**షెడ్యూలు**

Chittoor District-Madanapalli Sub-district- Madanapalli Mandal- Madanapalli Area-Madanapalli Village Ward No.17, Nehru Nagar Extension-Circar Kushki Sy.No.276-vacant site-bounded on: East: House of P.Sazrasamma, West: House of S.Anasuyamma; North: Site belongs to Krishnamurthy; South: Road, in between this site measuring East to West on both sides - 14 fts. or 4.26 mts., North to South on both sides 74 fts. or 22.56 mts, admeasuring 1036 Sq.fts. or 115.11 Sq. yards of vacant site.

**P.GOVINDASWAMY REDDY,** Panel Advocate,
LIC HOUSING FINANCE Ltd, Tirupati.
Cell No.9247807566 Place : Tirupati, Dated : 27.11.2024

# కన్నుల పండుగగా అయ్యప్ప స్వామి 13 వ లక్షార్చన

**యర్రగుంట్ల నవంబర్ 27 ప్రభాతవార్త**

పట్టణ పరిధిలోని కడప రోడ్డులో వెలిసిన శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం అయ్యప్ప మాలదారులచే అయ్యప్ప కు లక్షార్చన పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి కి విశేష పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు, అయ్యప్ప, వినాయక, కుమార స్వామి వారికి అత్యంత శోభాయమానంగా , కనుల విందుగా అలంకరించారు. గణపతి, అయ్యప్ప స్వామి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా తయారు చేసి అంబులంపై ఆసీనులను చేశారు. అయ్యప్ప స్వామి మూలవిరాట్కు బస్మాభిషేకం, గందాభిషేకం, గోకు క్షీరాభిషేకం, పంచామృతాభిషేకం, నెయ్యాభిషేకములను గురు స్వాములు గుడిపాటి నరసింహులు, పెద్దిరెడ్డి, ఈశ్వరయ్యలు ఆధ్వర్యంలో అభిషేకాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. అర్చకులు నాగరాజు శర్మ, సోమశేఖర్ శర్మలు దంపతులతో శ్రీ గణపతి హెమం పూజా అష్టలక్ష్మి కళాశాల పూజ కార్యక్రమాన్ని నిర్వహించాడరు. 108 మంది అయ్యప్ప మాలదారులచే లక్ష్యార్చన పూజా కార్యక్రమం చేశారు. మహా మంగళహారతితో పూజ కార్యక్రమాన్ని ముగించారు. అంబులం పూజ కోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన 18 మెట్ల మండపం భక్తులను ఎంత గానో ఆకట్టుకుంది. అయ్యప్ప మాలధారణ స్వాములు, గురుస్వాముల భక్తి పాటలతో ఆ ప్రాంతం పులకరించింది. అయ్యప్ప భక్తులు ఆలపించిన గీతాలతో మారుమోగింది. అనంతరం గురుస్వాములు మాట్లాడుతు అయ్యప్ప దీక్ష ఆ



రోగ్య రక్ష అని అన్నారు. చిన్న పెద్ద అని తేడా లేకుండా ప్రతి వ్యక్తిని దైవ స్వరూపంగా భావించ డమే దీక్ష పరమార్థం అన్నారు. ఆధ్యాత్మిక చింతన పెరగడమే కాకుండా దురలవాట్లకు దూరమై సంపూర్ణ ఆరోగ్యం క్రమశిక్షణతో కూడిన జీవన విధానం ధార్మిక భావాలను అలవర్చుకోవాలని వారు అన్నారు. ఆలయ కమిటీ నిర్వాహకులు నాగిరెడ్డి, మోహన్ రెడ్డి లు అయ్యప్ప మాలదారులకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా అన్ని వసతులను ఏర్పాటు చేశారు. దాతల సహకారంతో మాలాధారణ వేసిన అయ్యప్ప స్వాములకు భక్తులకు వేలాది మంది గ్రామ ప్రజలకు భిక్ష (అన్నదానం) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాలాధారణ వేసిన అయ్యప్ప భక్తులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు జరిగితే అన్నీ అనర్థాలే



**చిన్నమండెం నవంబర్ 27 ప్రభాతవార్త:**

బాల్యవివాహాలు చేయడం వలన అన్ని అనర్థాలు జరుగుతాయని యస్ ఐ సుదాకర్ పేర్కొన్నారు. మండలంలోని మోడల్ స్కూల్ లో బుధవారం బాల్య వివాహాలు అరికట్టడం అనే విషయంపై విద్యార్థులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన యస్ ఐ మాట్లాడుతూ సరైన వయసు అర్హత లేకుండా బాల్య వివాహాలు జరిపిస్తే అన్ని విధాలా అనర్థాలను ఏదుర్కో వలసి వస్తుందని తెలిపారు. చిన్నవయసులో బాధ్యతలు పడడం ఉపాధి ఆదాయ అవకాశాలు లేక పోవడం వలన కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయన్నారు. అలాగే శరీర మానసిక పరిపక్వత లేకపోవడం వలన గర్భస్రావాలు, అనారోగ్య సంతానాలు కలుగుతాయని కావున బాల్య వివాహాలను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని కోరారు. దాంపత్యం పై అవగాహన లేని కారణంగా బార్య భర్తల మధ్య మనస్పర్థలు ఏర్పడి విడాకుల వరకు దారి తీసే ప్రమాదం వుందన్నారు. ఈ వయసులో యువత బాగాచదివి భవిష్యత్ ప్రణాళిక ద్వారా తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నరసింహులు, యన్‌యస్‌యస్‌పిఒ నాగనవీన్‌కుమార్, సుబ్బారాయుడు, విద్యార్థులు పోలీస్ సిబ్బంది, ఐటిడిసి సభ్యులు పాల్గొన్నారు.

## ఇంటిస్థలాలపై న్యాయం చేయండి

### ఎమ్మెల్యేకు బాధితులు వేడుకోలు



ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేస్తున్న బాధితులు

**మదనపల్లె, నవంబర్ 27 ప్రభాతవార్త :**

మా ఇంటిస్థలాలను కాపాడి న్యాయం చేయాలంటూ ఎమ్మెల్యే షాజహాన్‌బాషాకు బుధవారం బాధితులు వేడుకొన్నారు. రూరల్ మండలం కోళ్ళబైలు గ్రామ పంచాయితీ జగన్ కాలనీ పరిసరాల్లో ప్రభుత్వ స్థలంలో లేవుట్లు వేసి అమ్ముకొన్న స్థలాలకు ఇంకొక్కరికి పట్టాలు ఇప్పిస్తూ భూ దందాలకు పాల్పడుతున్న మురళి నుండి తమ ఇంటి స్థలాలను కాపాడి న్యాయం చేయాలని బాధితులు ఎమ్మెల్యేకు విన్నవించారు. 12ఏళ్ళ క్రితం చేనేత కార్మిక సంఘం పేరుతో ఇంటి పట్టాలు ఇప్పిస్తానని వందలాది మంది వద్ద డబ్బులు వసూలు చేసి ఇంటి పట్టా ఇవ్వకుండా, కోర్టు, పోలీస్‌స్టేషన్‌ల చుట్టు తిప్పుతున్నారని బాధితులు ఆవేదన చెందుతున్నారు. ఒకరికి ఇచ్చిన పట్టాలను మరొకరికి ఇస్తూ రెవెన్యూ, పోలీసు అధికారులతో కుమ్మకై తమను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ, పోలీస్ అధికారులతో సమగ్ర విచారణ జరిపించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులతో క్షేత్రస్థాయిలో విచారణ జరిపించి న్యాయం చేస్తానని బాధితులకు హామీ ఇచ్చారు.

## విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి పెంపొందించాలి

**రాజంపేట అర్బన్, నవంబర్ 27, ప్రభాతవార్త:**

ఉపాధ్యాయులు జ్ఞానాన్ని అందించడమే కాకుండా, విద్యార్థుల నైపుణ్యం, ఆలోచనా ధోరణిని అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టాలని హైదరాబాదు విజ్ఞాన భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వై.వి.ఎస్.ఎస్.వి ప్రసాదరావు సూచించారు. బుధవారం అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో "సక్సెస్ ఫుల్ టీచింగ్-లెర్నింగ్, రీసెర్చ్ ప్రాక్టిసెస్" అనే అంశంపై ఒకరోజు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తు రూపకర్తలని అన్నారు. వారిని కేవలం పాఠాలను బోధించేవారిగా కాకుండా, ప్రేరణ కలిగించే వ్యక్తులుగా మార్చాలని పిలుపునిచ్చారు. డిజైన్ థింకింగ్, బ్లెండెడ్ లెర్నింగ్ వంటి ఆధునిక బోధన పద్ధతులు ఉపాధ్యాయుల సామర్థ్యాలను పెంచడానికి అవసరం అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను పరిస్థితులకు అనుగుణంగా అన్ని విధాల సంసిద్ధత చేయడంతో పాటు ఆలోచనా ధోరణిని అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. అనంతరం ఛాన్సలర్ డా.సీ. గంగిరెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విశ్వ విద్యాలయానికి విద్యా ప్రమాణాలను పెంపొందించడానికి సహకరిస్తాయన్నారు. ప్రో ఛాన్సలర్ సి.అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ టీచింగ్ లెర్నింగ్ ప్రాక్టిసెస్‌లో కొత్త పద్ధతులు ఆవిష్కరించడంలో ఉపాధ్యాయులు ముందుండాలని అభిప్రాయపడ్డారు. రిజిస్ట్రార్ డా.ఎన్.మల్లికార్జున రావు విద్యార్థుల భవిష్యత్తు కోసం ఇలాంటి కార్యక్రమాలు మరింత అవసరమని చెప్పారు. అనంతరం డీన్లు, విభాగాధిపతులు, బోధనా సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ అనుభవాలను పంచుకోవడంతో పాటు మోడర్న్ టెక్నాలజీ, నూతన బోధన విధానాల అమలు గురించి చర్చించారు.




## పోలీస్ క్రీడల్లో మహిళా కానిస్టేబుల్ ప్రతిభ

**మదనపల్లె క్రైమ్, నవంబర్ 27 ప్రభాతవార్త :**



పోలీస్ క్రీడల్లో మదనపల్లె మహిళా కానిస్టేబుల్ ప్రతిభ కనబరిచినట్లు డి.ఎస్.పి కొండయ్య నాయుడు బుధవారం సాయంత్రం మీడియాకు తెలిపారు. డిఎస్పీ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా, రాయచోటి పోలీస్ పరేడ్ మైదానంలో బుధవారం జిల్లా వార్షిక పోలీస్ స్పోర్ట్స్ గేమ్స్ మీట్ 2024 పోటీలు జరిగాయన్నారు. క్రీడలను జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు డిస్ట్రిక్ట్ అండ్ స్పోర్ట్స్ ఫ్లాగ్ ను ఎగురవేసి క్రీడాలను ప్రారంభించారు. క్రీడల్లో స్టేట్ మీట్ లో డెకాత్‌లెవన్ 10 ఈవెంట్లు జరగగా, వరుసగా మూడేళ్ల గోల్డ్ మెడల్ సాధించిన హెడ్ కానిస్టే బుల్ 672 యం.చెన్నయ్య, రాష్ట్ర అథ్లెటిక్స్ లో 4గోల్డ్ మెడల్స్, 3 సిల్వర్, 2 బ్రాంజ్ మెడల్స్ సాధించి, కబడ్డీ హ్యాండ్ బాల్ అల్ ఇండియాతో ఆడిన మదనపల్లె ఉమెన్ పిసి 1836 పి.శశికళ ఎస్పీ గారికి క్రీడా జ్యోతిని అందించగా ఎస్పీ క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడలను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ క్రీడల్లో మదనపల్లి తాలూకా పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న శశికళ ప్రతిభను కనబరిచిందని చెప్పారు.

## హెవీ డ్యూటీ లైసెన్సులు మంజూరు

**కడప, నవంబర్ 27, ప్రభాత వార్త:**



నగరంలోని శంభో ఫౌండేషన్ ఆధ్వర్యంలో డ్రైవింగ్ లో హెవీ లైసెన్స్ పూర్తి చేసిన వారికి లైసెన్సులు మంజూరు చేసినట్లు ఆ సంస్థ సిబ్బంది తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెవీ లైసెన్స్ పొందిన మొదటి బ్యాచ్ వారికి ఆర్టీసీ రీజనల్ మేనేజర్ గోపాల్ రెడ్డి, డిపో మేనేజర్ దిల్లేశ్వర్, భారతి సిమెంట్ తరఫున భార్గవరెడ్డి లు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇవి డ్రైవింగ్ లైసెన్స్ చాలా కష్టతరమైందని దానిని అధిగమించి నేర్చుకోవడం వారి కృషి పట్టుదలకు నిదర్శనం అన్నారు. హెవీ డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన మీరు మంచి డ్రైవర్లుగా పేరు తెచ్చుకోవాలని వారు తెలిపారు.

## రాష్ట్ర స్థాయి క్రీడలకు గురుకుల పాఠశాల విద్యార్థులు



**బ్రహ్మం గారి మఠం, నవంబర్ 27 ప్రభాతవార్త ః**

బ్రహ్మంగారిమఠంలోని స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు గండి గురుకుల కళాశాలలో జరిగిన జోనల్ లెవెల్ క్రీడా పోటీల్లో విజయకేతనం ఎగరవేసి నేటి నుండి ఏలూరు జిల్లాలో పెదవేగి గురుకుల పాఠశాలలో జరుగు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ హరి ప్రకటనలో పేర్కొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా కళాశాలకు చెందిన విద్యార్థులు హై జంప్ లో అజయ్ మొదటి స్థానం సాధించగా క్యారమ్స్ లో వెంకటసుబ్బయ్య, వెంకట చరణ్ మొదటి స్థానం,శివమణి ఖో ఖో లో ద్వితీయ స్థానంలో విజయం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనందుకు వారికి పాఠశాల ఉపాధ్యాయుల బృందం తరఫున హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానని వారి విజయానికి కృషిచేసిన కళాశాల పిడి రాహుల్ మరియు వ్యాయామ ఉపాధ్యాయులు మహేష్ ను అభినందిస్తున్నట్లు వారు తెలియజేశారు ఈ సందర్భంగా రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రాంగణంలో ఉపాధ్యాయ బృందం నడుమున సత్కరించి రాష్ట్రస్థాయి పోటీల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

## పట్టణ అభివృద్ధికి ఎళ్లవేలాలా కృషిచేస్తా

### :మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి

**బద్వేలు అర్బన్, నవంబర్ 27 (ప్రభాతవార్త):**



బద్వేలు పట్టణ అభివృద్దికి ఎళ్లవేలాలా తనవంతు కృషిచేస్తానని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి పేర్కొన్నారు. బుధవారం బద్వేలు పట్టణ అభివృద్ధి కమిటి కార్యాలయాన్ని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ప్రజలందరికీ అన్ని మౌలిక సదుపాయాల కల్పనకు తనవంతు కృషిచేస్తానన్నారు. మున్సిపాలిటీపరిధిలో ఏ సమస్య ఉన్నా పట్టణ అభివృద్ధి కమిటివారు తన దృష్టికి వస్తే సమస్యల పరిష్కారానికి నిరంతరాయంగా అందుబాటులో ఉంటానన్నారు. అలాగే బద్వేలు పట్టణ కమిటి ఆధ్వర్యంలో పట్టణ అభివృద్దిలో భాగస్వాములు కావాలని పట్టణ సుందరీకరణలో భాగస్వామ్యం కావాలన్నారు. అనంతరం కమిషనర్ నరసింహారెడ్డికి బద్వేలు పట్టణ కమిటి అధ్యక్షులు నానబాల వెంకటేశ్వర్లు, గౌరవాధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు, గౌరవ సలహాదారు కేవి.సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి గురుమూర్తి, ఉపాధ్యక్షులు సత్తార్, రమణారెడ్డి, చెన్నక్రిష్ణారెడ్డి, సిద్దేశ్వర ప్రసాద్,అన్వర్, లద్దికం సురేష్, హనుమంతు, బాలగుర్రన్న, శ్రీనివాసులు, సత్తార్ ,అలంగీర్, హసన్, రసూల్‌తో పాటు పలువురు సాదరంగా ఆహ్వానం పలికి శాలువా పూలమాలలతో సత్కరించారు. అనంతరం పట్టణ అభివృద్ది కమిటిసభ్యులు మాట్లాడుతూ ఇప్పటికే తమ కమిటి ఆధ్వర్యంలో మొక్కలు నాటడం, వాటిని పరిరక్షించడంతో పాటుపలు కార్యక్రమాలు చేపట్టామని, మున్ముందు కమిషనర్ సహకారంతో మరింత ముందుకెళ్లేందుకు పట్టణాభివృద్ధికిమరింత కృషిచేస్తామన్నారు.

## వివాహ పరిచయ వేదిక కార్యక్రమం



**బద్వేలు అర్బన్, నవంబర్ 27 (ప్రభాతవార్త):**

బద్వేలు, గోపవరం, అట్లూరు మండలాల పరిధిలో ఉన్నటువంటి శ్రీ ఆర్య వైశ్య యువతి, యువకుల కోసం శ్రీ ఆర్యవైశ్య వధూవరుల వివాహ పరిచయ వేదిక కార్యక్రమం డిసెంబర్ 15వ తేది ఆదివారం పులివెందులలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో ఉదయం 9 గంటలకు నిర్వహించడం జరుగుతుందని ఈ వివాహ పరిచయ వేదికకు బద్వేలు నియోజకవర్గ వ్యాప్తంగా ఆర్యవైశ్య యువతి, యువకులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆర్య వైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కేవి.సుబ్బారావు, జిల్లా ఆర్యవైశ్య సంఘం పబ్లిక్ కమిటి అండ్ మీడియా సెల్ ఛైర్మన్ వల్లంకొండు వెంకటరమణ, మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, మున్సిపల్ కౌన్సిలర్ చెవుల వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్తి వివరాలను కమిటివారు ఇచ్చిన కరపత్రంలో పూర్తి చేసి రూ.500లు సభ్యత్వ రుసుమును ఫోన్‌పే ద్వారా చెల్లించాలన్నారు. డిసెంబర్ 10వతేదిలోపు తమ దరఖాస్తులు నమోదుచేసుకోవాలని వారికి మాత్రమే 15వ తేది అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. వధూవరులతో కలిపి సంరక్షకులను ముగ్గురుని అనుమతించడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాలను వాసవిపులివెందుల అట్‌ద డేట్ ఆఫ్ జీ మెయిల్.కామ్ ద్వారా వివరాలను మెయిల్ ద్వారా పంపాలన్నారు. వివరాలకు 949445004, 9440887395 నంబర్లను సంప్రదించారు.

## అర్హులకు మూడు సెంట్లు ఇండ్ల స్థలాలు

### - ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి



**పీలేరు నవంబర్ 27 ప్రభాతవార్త ః**

పీలేరు నియోజకవర్గ వ్యాప్తంగా అర్హులైన వారికి మూడు సెంట్లు ఇండ్ల స్థలాలు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. పీలేరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తరహాలో ఒకటిన్నర సెంటు ఇచ్చారని, ఈ స్థలం పేదలకు ఇండ్లు కట్టుకోవడానికి ఎలాంటి సౌకర్యం లేకపోవడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకించి దీనిపై అధ్యయనం చేశారని ఆయన అన్నారు. ఆయన ఆదేశాల మేరకు అర్హులైన పేదలందరికీ మూడు సెంట్లు చొప్పున ఇండ్ల స్థలాలు కేటాయించడానికి నిర్ణయం తీసుకోవడంకరిగిందని ఆయన అన్నారు. ఈ మేరకు ఆయా గ్రామ సచివాలయాల్లో లబ్ధిదారులు వెళ్లి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన వారికి ఇండ్లు మంజూరు అవుతుందని ఒకవేళ గత ప్రభుత్వంలో ఇండ్లు మంజూరు అయి ఉంటే అలాంటి వారికి తిరిగి ప్రస్తుతం అనర్హుల జాబితాలో చేరతారన్నారు. ఈ మేరకు పీలేరులో తిరుపతి మార్గం గూడ రేవుపల్లి పంచాయతీ 198వ సర్వే నెంబర్ లో 13 ఎకరాల స్థలాన్ని ఇండ్ల లేఔట్ కోసం ప్రతిపాదించారు. అనంతరం డిగ్రీ కళాశాల ఎదురుగా ఉన్న ఇందిరమ్మ కాలనీ సమీపంలో ప్రభుత్వ భూమి ఇండ్ల లేఔట్ కోసం ప్రతిపాదించారు. సర్వే చేసి రోడ్లు డ్రైనేజీ కాలవలు వదిలేసి లేఔట్ వేసి నివేదిక సమర్పించాలని అధికారులను ఆయన సూచించారు.

## వృత్తివిద్యనైపుణ్య కోర్సుల మీద అవగాహన ఉండాలి




**మైదుకూరు, నవంబర్ 27, ప్రభాతవార్త:**

విద్యార్థులు వృత్తి విద్య నైపుణ్య కోర్సుల మీద అవగాహన పెంచుకోవాలని మైదుకూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోశెట్టి రామ్మోహన్ తెలిపారు.బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 9,10వ తరగతి విద్యార్థులకు ఒకేషనల్ ఎడ్యుకేషన్లో భాగంగా పారిశ్రామిక క్షేత్ర ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇందులో భాగంగా మేధా గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ నందు కంప్యూటర్ ల్యాబ్ ను సందర్శించి కంప్యూటర్ కోర్సులను అభ్యసించడం ద్వారా భవిష్యత్తులో వారికి కలిగే ప్రయోజనాలను కాలేజీ యాజమాన్యం అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోశెట్టి రామ్మోహన్ మాట్లాడుతూ ఒకేషనల్ టెక్నికల్ కోర్సుల ద్వారా విద్యార్థులకు ఉన్నత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు త్వరగా లభిస్తాయని మరియు వృత్తి విద్యా నైపుణ్య కోర్సుల మీద అవగాహన పెంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వృత్తి విద్య ఉపాధ్యాయులు గురు మోహన్ మరియు సీనియర్ ఉపాధ్యాయులు మునెయ్య, శ్రీనివాసులు, ఆనందరావు, సూర్యనారాయణ రెడ్డి, పద్మనాభయ్య మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాల జిల్లాగా తీర్చిదిద్దాలి




**లక్కిరెడ్డిపల్లి : నవంబర్ 27, ప్రభాతవార్త**

బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని, వీటిపై అవగాహన కలిగి ఉండాలని ఐసీడీఎస్ పీవో పద్మావతి అన్నారు. బుధవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం నుండి మూడు రోజుల కోడలి వరకు అంగన్వాడి కార్యకర్తలు చే ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు, పౌష్టికాహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు. బాల్యవివాహాలు చేయడం వల్ల బాలికలు అనారోగ్యం బారినపడతారన్నారు. 18 సంవత్సరాల వరకు బాలి కలకు వివాహాలు చేయకూడద న్నారు. దీనివల్ల శారీరకంగా, మానసికంగా ఇబ్బందులు కలుగు తాయన్నారు. బాలిం తలు, గర్భిణులు పౌష్టికాహారం తీసుకునేలా చూడాలన్నారు. కార్యక్రమంలో సుకుమారి, రుక్మి, మల్లికా అయిషా, రత్న, సాహిన, రేష్మా పాల్గొన్నారు.

# మాల ధారణం...నియమాల తోరణం... ఏటా పెరుగుతున్న అయ్యప్ప భక్తులు



**లక్కిరెడ్డిపల్లె, నవంబరు 27, ప్రభాతవార్త:**

కార్తీక మాసం సూజలకు పెట్టింది పేరు సూర్యోదయంలోగా స్నానాలు..పూజలు... ఉపవాసాలు ఎక్కడాచూసినా ఆధ్యాత్మిక శోభతో పూజా కార్యక్రమాలే కనిపిస్తాయి. మాలధారణలు సంప్రదాలు.. ఆధ్యాత్మికత ఉట్టిపడతాయి. ఈమాసంలో వందలాదిగా భక్తులు జ్యోతి స్వరూపుడైన అయ్యప్ప కార్తీకంలో కఠిన నియమనిష్టలతో అయ్యప్ప దీక్షలు చేపట్టడం జన్మజన్మల పుణ్యఫలంగా భావిస్తారు, శరీరాన్ని మనసును అదువులో ఉంచుకొని సన్మార్గంలో పమనింపజేసేది అయ్యప్ప మండల దీక్ష 41 రోజులపాటు అయ్యప్పకు ఆత్మనివేదన చేసుకుంటూ నిత్య వరణఘూషతో మనసారా అయ్యప్ప స్వామిని కొలవడమే ఈ దీక్ష పాటించాల్సిన నియమాలపై ప్రజాతవార్త ప్రత్యేక కథనం దీక్షను ఆచరిస్తారు. శివునికి ప్రీతిపాత్రమైన కర్పూర హారతి ఇనున్న రమణ గురు స్వామీ దీక్ష చేపట్టే విదానం:అయ్యప్పస్వామి దరించాలనుకునే వారు3 రోజుల ముందు నుంచే పవిత్రంగా ఉండాలి, మద్యం మాసం తదితర దురలవాట్లుకు దూరంగా ఉండాలి, మాలదారణ కు తల్లిదండ్రులు, బార్య అనుమతి ఉండాలి. తల వెంట్రుకలఉ, గోళ్లు ముందుగానే కత్తిరించుకోవాలి మాలధరించే రోజు పాద రక్షలు లేకుంబా శుభ్రమైన దుస్తులను ధరించి నల్లని లుంగీ, కందువా, చొక్కా తుల

మాల తీసుకోని ఆలయాలకు వెళ్లాలి. ఆరు సార్లు శబరి యాత్రకు బయలుదేరి మకరజ్యోతిని దర్సంచుకున్న గురుస్వామి నుంచి మాల స్వీకరించాలి. స్వీకరించే ముందు బ్రహ్మదేవుని చంద నంగా శివుడి, విభూదిగా, విష్ణువును కుంకుమ రూపంగా భావించి నుదుటిపై దిద్దుకోవాలి. కుటుంబంలో తల్లితండ్రులు మరిణిస్తే ఏడాది పాటు మాల దరించకూడదు. బార్య మరణిస్తే ఆరు నెలల పాటు దీక్షకు దూరంగా ఉండాలి.

### దీక్ష స్వీకరించాక

మాల ధారులు మండల దీక్షను పూర్తిగా చేసు కోవడానికి విడిది ఏర్పాటు చేసుకోవాలి. ఇంట్లో స్థలం ఉంటే పెట్టుకోవచ్చు. అలా వీలుకాకుండా సామూహికంగా సన్నిదానం ఏర్పాటు చేసి నూతన వస్త్రంపై బియ్యం పోసి గణపతి. సుబ్ర హ్మణ్యం స్వామి, అయ్యప్ప స్వాముల చిత్రపటాలను ప్రతి ష్టిం చాలి. మండల దీక్ష కోసం సంకల్పం తీసుకోని కలశస్థాపన చే యాలి. ఒక సారి కలశ స్థాపన జరిగాక దీక్ష ముగిసే వరకు కదలించకూడదు. దేవతామూర్తులు చిత్ర పటాలను శిరస్సు నుంచి పాదాల వరకు అలంకరణ చేయాలి దీపారాదాన చేసిన ఆనంతరం ముందుగా గణపతి స్వామి పూజించాక అయ్యప్ప పూజ నిర్వహిం చాలి. మొదటి సారి మాలధరిస్తే కన్నె స్వామి అని రెండవ సారి కత్తి స్వామి, మూడోవ సారి గంట స్వామి నాలుగవసారి గద స్వామి, ఐదు నుంచి 18 సార్లు వరకు వివిధ పేర్లుతో పిలుస్తారు.

### పదునెట్టాంబడి వరమార్థం

పదునెట్టాంబడి అంటే 18 మెట్లు అని అర్థం, ఈ మెట్లులో ఎంతో ఉంటుంది. కామం, క్రోద, లోభ, మద, మాత్సర్యం మోహం మహత్యం దర్పం, అహంకారం, వీక్షణాశక్తి, వినికిడి శక్తి, ఆఘ్రాణ శక్తి,రుచఇ చూసే శక్తి, స్వర్ష శక్తి, సత్వగుణాలు, తమోగుణం, రజోగుణం, విద్య, అవిద్య, ఇలా అష్టాదశ శక్తులు అయ్యన్న ఆలయం ముందు మెట్లుపై నిక్షిప్తమైన ఉన్నాయని గురుస్వాములు వివరిస్తున్నారు. ఆ మెట్లలో 18 రకాల శక్తులు ఉండటం వల్ల 18 సార్లు యాత్ర చేసి వస్తే తమ జన్మ సార్థకమని భక్తుల ప్రగాఢ వి శ్వాసం.

**నియామాలు....;** మాల ధరించి స్వాములంతా నిత్యం బ్రహ్మ ముహుర్తంలో నిద్రలేచి చన్నిటి స్నానమాచరించి సూర్యోదయం కాకాముందే పూజను ముగించాలి. తిరిగి సాయత్రం చన్నిటి స్నానం చేసి నంద్యాపూజ చేయాలి. స్వాములు స్వయంగానే పండుకోవాలి, అలా కాని పరిస్థితుల్లో నిష్టగా ఉన్న వారు ఆహర పదార్థాలను తయారు చేయవచ్చే సూర్యుడు నెత్తిమీదకి వచ్చాక మధ్యాహ్నం మూడు గంటలలోపు భిక్ష చేయాలి సాయంత్రం పూజ అనంతరం కోద్ది మొత్తంలో అల్పాహారన్ని సీకర్వించాలి కటిక నేలపై నిద్రిస్తూ ఉల్లి, వెల్లూలి, లేకుండా సాత్వకా హారం తీసుకోవాలి. మాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తీయకుండా నిత్యం ఒక దేవాలయాన్ని దర్శించాలి. స్వామియే శరణం అయ్యప్ప అనే మంత్రాన్ని జపించాలి. అష్ట రాగాలు పంచేంద్రియాలు త్రిగుణాలు, విద్య, ఆవిద్య, అనబడే పదునెట్టాంబడికి దూరంగా ఉండాలి తన శక్తి కోద్ది ఎక్కసారై నా ఐదుగురు అయ్యప్పలరు భిక్షపెట్టాలి. శకణ మూష ప్రియుడైన అయ్యప్ప పూజల్లో తరచూ పాల్గోనాలి, హిసాత్మక చర్యలు దుర్మాషలాడలం అసత్యం, వలక రాదు, సమయంలో హోదా వయస్సు, పేద, ధనిక తేడా లేకుండా అయ్యప్పలందరికి పాధాబివందనం చేయాలి. దీంతో తల్లిదండ్రులు మినహ దీక్షలో లేని వారికి పాదాభివందనం చేయకూడదు, బ్రహ్మాచర్యం పాటిస్తూ నుదిటిపై విభూదిష్ కుంకుమ, చందనం విధిగా ఉం డాలి. నల్లని దుస్తులు ధరించి "కాళ్లకు చెప్పులు లేకుండా తిరు గుతూ ఎదుటి అయ్యప్పలను గౌరవించాలి.

**మాల విరమణ....** శబరిమాలలో అయ్యప్ప స్వామి దర్శనానతంరం దీక్షాపరులు ఇంటకి తిరిగి వచ్చాకే మాల విరమణ చేయాలి ఇంటి వద్ద మాతృమూర్తితో మాల తీయించాలి దానిని తరువాత ఏడాది కోసం భద్రపరచాలి. కోందరు తిరుపతి వెంకటేశ్వరస్వామి సన్నిధిలో మొక్కు తీర్చుకువుందుకు వెళ్లి అక్కడే మాలతీస్తున్నారు.



**మతసామరస్యానికి ప్రతీక అయ్యప్పదీక్ష:** అయ్యప్ప దీక్ష మత సామరస్యానికి ప్రతీక, కు



లం, మతం, చిన్నా పెద్దా అనే తేడా లేకుండా ప్రతి వ్యక్తిని దైవ స్వరూపంగా బావించడమే కాకుండ దురలవాట్లుకు దూరమై సంపూర్ణ ఆరోగ్యం క్రమ శిక్షణతో కూడిన జీవన విదానం ధార్మికబావాలు అలవడతాయి. 38 సంవత్సరాలుగా లక్కిరెడ్డిపల్లి మండలం నందు రామాలయంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు

మర్రి చెట్టు లక్ష్మీనరసింహా స్వామీ ఆలయం నందు గత 15 సంవత్సరాలుగా మరియు గత 4సంవత్సరాల నుండి నామాల గుట్ట పై మండలంలోని అయ్యప్పలకు మాల దరించి వారికి నియమ నిబందనలు ద్వారా వారికి తెలియ చేసి వారి జీవితా గమ్యంలో మార్పు తీసుకురావడమే నా లక్ష్యం.